

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 20-5-2025 పేజీలు: 19


# కూటమిలో కుమ్ములాట

## డిప్యూటీ మేయర్ ఎన్నికలో హైడ్రామా

- జనసేనకు పదవి కట్టబెట్టడంతో టీడీపీ కార్పొరేటర్ల అలక
- ఎన్నికకు రాకుండా బీచ్ రోడ్డులో ఒక హోటల్‌లో సమావేశం
- 10 నిమిషాలు ఉండగా కౌన్సిల్‌కు వచ్చిన టీడీపీ ఎమ్మెల్యేలు
- డుమ్మాకొట్టిన పలువురు కార్పొరేటర్లు కోరానికి 56 మంది సభ్యులు అవసరం కాగా.. 54 మందే హాజరు
- కోరం లేక ఎన్నికను నేటికి వాయిదా వేసిన ప్రిసైడింగ్ ఆఫీసర్ అశోక్

**(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)**

డిప్యూటీ మేయర్ ఎన్నిక కూటమిలో కుమ్ములాటకు దారి తీసింది. ఈ పదవిని జనసేనకు కట్టబెట్టడంతో టీడీపీ కార్పొరేటర్లలో తీవ్ర అసంతృప్తి రేగింది. దీంతో ఈ ఎన్నిక ఆద్యంతం హైడ్రామా నడిచింది. చివరకు పలువురు టీడీపీ కార్పొరేటర్లు ప్రత్యేక కౌన్సిల్ సమావేశానికి డుమ్మా కొట్టడంతో కోరం లేక ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. మేయర్ ఎన్నిక విషయంలో టీడీపీకి ఏకపక్షంగా మద్దతు తెలిపితే.. డిప్యూటీ మేయర్‌కు మాత్రం టీడీపీ దెబ్బకొట్టడాన్ని జనసేన శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. మేయర్ ఎన్నిక వాయిదా వెనుక టీడీపీ ఎమ్మెల్యేల పాత్ర ఉందన్న అనుమానంతో నగిలిపోతున్నాయి.

### బెడిసి కొట్టిన సీల్డ్ కవర్ ప్లాన్



ఊహించినట్లుగానే డిప్యూటీ మేయర్ ఎన్నికలో హైడ్రామా నడిచింది. టీడీపీ, జనసేనల మధ్య ఈ పదవి చిచ్చు పెట్టింది. చివరి క్షణం వరకు టీడీపీ కార్పొరేటర్లు ఈ పదవి కోసం గట్టిగా పట్టబట్టారు. ఈ పరిస్థితిని గమనించిన అధిష్టానం తెలివిగా సీల్డ్ కవర్ రాజకీయాన్ని తెరపైకి తీసుకువచ్చింది. డిప్యూటీ మేయర్ ఎవరన్న విషయాన్ని ముందుగానే ప్రకటించిన ఆశావహులు ప్రత్యేక సమావేశానికి డుమ్మా కొట్టే అవకాశాలు ఉన్నాయని గ్రహించింది. అందుకు తగ్గట్టుగానే (తరువాయి 2వ పేజీలో)

# ఆ 27 మంది కార్పొరేటర్లపై కోర్టుకెళ్తాం: బొత్స



**విశాఖపట్నం, మే 19, మేజర్ న్యూస్:** గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక సమయంలో తమ పార్టీ నుంచి కూటమి పార్టీల్లోకి వెళ్లిన 27 మంది కార్పొరేటర్ల పై తమ పార్టీ కోర్టుకు వెళ్లబోతోందని విధానమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ తెలియజేశారు. సోమవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ మేయర్ ఎన్నిక సమయంలో తమ పార్టీ కార్పొరేటర్లకు విప్ జారీ చేశామని, ఈ విషయాన్ని ఎన్నికల అధికారికి కూడా తెలియపరచామని చెప్పారు. అయితే ఈ కార్పొరేటర్లు విప్ ధిక్కరించారని, దీనిపై తమ పార్టీ ఆ 27 మంది కార్పొరేటర్లకు నోటీసులు జారీ చేసిందని వివరించారు. ఈ నోటీసులను వివిధ రూపాలలో కార్పొరేటర్లకు తెలియజేశామని, అయినా వారు స్పందించలేదని బొత్స వివరించారు. వీరిని సస్పెండ్ చేయమని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారికి తెలియజేశామని, అయినా, అధికారులను స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ విషయంలో తమ పార్టీ కోర్టును ఆశ్రయించనుందని సత్యనారాయణ చెప్పారు.

# నేటికి డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా: అశోక్



**విశాఖపట్నం, మే 19, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ఉప మేయర్ ఎన్నికకు సంబంధించి ప్రత్యేక సమావేశం క్వారమ్ లేనందున వాయిదా వేయడమైనదని విశాఖ ఎన్నికల అధికారి మయూర్ అశోక్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955 లోని సెక్షన్ 90 ప్రకారం ఉప మేయర్ ఎన్నికల కొరకు ఈనెల 19న ఉదయం 11 గంటలకు నిర్వహించిన కార్పొరేషన్ ప్రత్యేక సమావేశంలో క్వారమ్ లేకపోవడం వలన మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేయడమైనదని ఆయన తెలిపారు.

## ఉగ్ర మూలాలు బయట పెట్టేందుకు

# రంగంలోకి దిగిన ఎన్ఐఏ

**విజయనగరం బ్యూరో , మే18, మేజర్ న్యూస్ :** పోలీసు వ్యవస్థలో ఇంటి దొంగల్ని పోలీసులు పట్టుకోలేక పోయారు. విజయనగరంలో ఉగ్ర కలకలం తెలిసిందే. ఒక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఏఎస్ఐ కొడుకే ఒక ఉగ్రవాదిగా మారాడు. హైదరాబాదులో బాంబు పేలుళ్లకు పథక రచన చేశాడు. ప్రశాంతతకు మారుపేరైన విజయనగరంలో ఉగ్ర కలకలం ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. పాకిస్తాన్ ఉగ్రవాదానికి విజయనగరంలో మూలాలు బయట పడ్డాయి. తీగలాగితే దొంగత కదిలింది. ఇక్కడి పట్టుబడిన వీరికి సౌదీ అరేబియా తో లింకులు బయటపడ్డాయి. ఐసీస్ తో సంబంధాలు వెలుగు చూశాయి. ఇది ఒక్కరితో ఆగేది కాదు. ఇంకా ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయన్నది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎవరెవరు సహకరిస్తున్నారు అన్నది త్వరలోనే ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూడనుంది.

# యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- 21న బీచ్ రోడ్డులో ట్రయల్ రన్
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

2వ పేజీలో







# 21 నుంచి స్టీల్ ప్లాంట్ వద్ద పీసీసీ చీఫ్ షర్మిల ఆమరణదీక్ష

2వ పేజీలో

# యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

**విశాఖపట్నం, మే 19, మేజర్ న్యూస్:** నగరంలో జూన్ 21న జరగబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వేడుకల నిర్వహణపై రాష్ట్ర సచివాలయం నుంచి సోమవారం సాయంత్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్ తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లాలో చేపడుతున్న చర్యలను వివరించారు. జిల్లాలో ఇప్పటికే ప్రాథమికంగా అందరి అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించామని, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో 2.50 లక్షల మందిని భాగస్వామ్యం చేసేందుకు కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే అనువైన స్థలాలను గుర్తించామని, శిక్షకుల ద్వారా శిక్షణలు ప్రారంభించామని చెప్పారు. దీనిలో భాగంగా మాసోత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 21వ తేదీ ఉదయం 6.30 నుంచి 8.00 గంటల మధ్యలో విశాఖ బీచ్ రోడ్లో 500 మందితో ప్రాథమిక వేడుకులను ప్రారంభించి ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఆ రోజు నుంచి మండల, గ్రామ స్థాయిల్లో అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

## 21 నుంచి స్టీల్ ప్లాంట్ వద్ద పీసీసీ చీఫ్ షర్మిల ఆమరణదీక్ష

### స్టీల్‌ప్లాంట్ యాజమాన్యానికి అల్టిమేటం

### రేపటి లోగా తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**విశాఖపట్నం, మే 19, మేజర్ న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్లో తొలగించిన రెండు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే 21వ తేదీ నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఇదే కాంగ్రెస్ కమిటీ చీఫ్ షర్మిల స్టీల్ ప్లాంట్ యాజమాన్యానికి అల్టిమేట్ ఇచ్చారు. విశాఖ ఉక్కు యాజమాన్యం నిరంకుశ ధరణితో వ్యవహరిస్తోందని, డిమాండ్ల సాధనపై కార్మికులు సమ్మె బాట పడుతుంటే కనీసం దిద్దుబాటు చర్యలకు కూడా యాజమాన్యం ముందుకు రావడం లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచన యాజమాన్యానికి లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికుల పొట్ట గొట్టిన యాజమాన్యం మరో 3 వేల మందిని రోడ్డున పడేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గం అని ఆమె విమర్శించారు. అన్యాయాన్ని ప్రశ్నించిన కార్మికులను సైతం ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయడం దారుణం. 20వ తేదీలోగా తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలి. రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలి. 2021 జనవరిలో తీసుకున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకుంటే 21వ తేదీ నుంచి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మద్దతుగా తాను కూడా ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని షర్మిల తెలియజేశారు. ఈ కార్యక్రమరో విశాఖ డీసీసీ అధ్యక్షులు అడ్డాల వెంకట వర్మరాజు ఆధ్వర్యంలో జరుగుతుంది.

## మినీ మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 19 , మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు కురుపాం నియోజకవర్గంలో మినీ మహానాడు ను మం గళవారం ఉదయం 10:00 గంటలకు గుమ్మలక్ష్మీపురంలో నిర్వహిసు_న్నామని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం తన క్యాంప్ కార్యాలయం దగ్గరలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ తప్పకుండా హాజరు కావాలని అన్నారు. ఈ మినీ మహానాడు కార్యక్రమానికి వచ్చే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా విధిగా పార్టీ కండువా వేసుకొని రావాలని, అలాగే సభ్యత్వ కార్డులతో హాజరు కావలసిందిగా తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరై మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

# కూటమిలో కుమ్ములాట



సీల్డ్ కవర్‌లో అభ్యర్థిని ఖరారు చేసి పంపించింది. చివరి నిమిషంలో అభ్యర్థిని ఖరారు చే స్తే ఇబ్బంది ఉండదని భావించింది. అయితే ఆ ప్లాన్ బెడిసి కొట్టింది. సోమవారం ఉదయం దసపల్లా హొటల్‌లో కార్పొరేటర్లతో ఎమ్మెల్యేలు సమావేశం నిర్వహించారు. ఇందులో జనసేన ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ సీల్డ్ కవర్‌లో ఉన్న 64వ వార్డుకు చెందిన జనసేన కార్పొరేటర్ దల్లి గోవిందరెడ్డి పేరును డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు. దీంతో టీడీపీ కార్పొరేటర్లు భగ్గు మన్నారు. అక్కడి నుంచి వెళ్లిపోయారు. డిప్యూటీ మేయర్ ఎన్నికకు వచ్చేది లేదని తేల్చి చెప్పారు. వీరంతా బీచ్ రోడ్డులో గ్రాండ్ బే హొటల్‌లో సమావేశమయ్యారు.

### ఆద్యంతం హైడ్రామా..

మరోవైపు డిప్యూటీ మేయర్ ఎన్నికకు సంబంధించి సోమవారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీలో ప్రత్యేక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. నిర్ణీత సమయానికి జనసేకు చెందిన 14 మంది కార్పొరేటర్లు, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాత్రమే హాజర య్యారు. మిగిలిన టీడీపీ, ఎక్స్ అఫీషియో సభ్యులు హాజరుకాలేదు. దీంతో ప్రిసైడింగ్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సభ్యుల కోసం వేచి చూశారు. మధ్యాహ్నం 12 గంటలలోగా ఎన్నిక జరగాల్సి ఉంది. 11.45 అయినప్పటికీ ఎవరూ రాకపోవడంతో ఎన్నికపై జనసేనలో టెన్షన్ నెలకొంది. కేవలం 10 నిమిషాలు ఉన్న సమయంలో టీడీపీ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు జీవీఎంసీకి చేరుకున్నారు. సమయం సమీపిస్తున్న నేపథ్యంలో సభ్యుల అటెండెన్స్ తీసుకోవాలని ప్రిసైడింగ్ ఆఫీసర్ సిబ్బందిని ఆదేశించారు. అందరిని లెక్కించగా ఎక్స్ ఆఫీషియో సభ్యులతో కలిపి 54 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. వాస్తవానికి ఎన్నిక నిర్వహిణకు 56 మంది కోరం ఉండాల్సి ఉంది. కానీ ఇద్దరు సభ్యులు తక్కువవడంతో, ఎవరైనా రావచ్చన్న అభిప్రాయంతో 12.10 గంటల వరకు సభ్యులను లెక్కిస్తూనే ఉన్నారు. కానీ అప్పటికీ రాకపోవడంతో ప్రిసైడింగ్ అధికారి మయూర్ అశోక్ కోరం లేక ఎన్నికను మంగళవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

### దుమ్మాకొట్టిన టీడీపీ కార్పొరేటర్లు

డిప్యూటీ మేయర్ పదవి కోసం టీడీపీ కార్పొరేటర్లు తీవ్రంగా పోటీ పడ్డారు. వాస్తవానికి టీడీపీలో 10 మంది ఈ పదవిని ఆశించగా.. ముగ్గురు పేర్లు ప్రముఖంగా వినిపించాయి. ఇందులో మేయర్ పీలా శ్రీనివాసరావు 76 వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాస్ పేరును ప్రతిపాదించారు. అలాగే విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు 18వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణిని, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలతలకు మద్దతు పలికారు. దీంతో చివరి వరకు డిప్యూటీ మేయర్ అభ్యర్థి విషయం తేలలేదు. చివరకు అధిష్టానం కల్పించుకుని సీల్డ్ కవర్‌లో అభ్యర్థిని ప్రకటించినప్పటికీ.. టీడీపీ కార్పొరేటర్లు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ మేయర్ ఎన్నికకు పలువురు దుమ్మా కొట్టారు. వాస్తవానికి ఈ ఎన్నిక నిర్వహణకు 56 మంది సభ్యుల కోరం ఉండాలి. కానీ ఈ సమావేశానికి 14 మంది జనసేన కార్పొరేటర్లు, ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్‌బాబు, కొణతాల రామకృష్ణ, సీపీఎం, సీపీఐల నుంచి ఒక్కొక్కరు, బీజేపీ నుంచి ఒక కార్పొరేటర్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు హాజరయ్యారు. టీడీపీ నుంచి 17 మంది కార్పొరేటర్ల వరకు ఈ సమావేశానికి దుమ్మా కొట్టారు. టీడీపీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు కూడా మధ్యాహ్నం 11.55కు కౌన్సిల్‌కు వచ్చారు. మరోవైపు విశాఖ ఎంపీ శ్రీభరత్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావులు హాజరుకాలేదు. డిప్యూటీ మేయర్ పదవి ఆశించిన కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, హేమలత, మంగవేణిలు అలక పాన్పు ఎక్కి సమావేశానికి దూరంగా ఉన్నారు. వీరి వర్గం వారు కూడా ఎన్నికకు రాలేదు. దీంతో కోరం లేక ఎన్నిక వాయిదా పడింది.

### గుర్రుగా జనసేన

టీడీపీ వ్యవహార శైలిపై జనసేన నాయకులు రగిలిపోతున్నారు. మేయర్‌పై అవిశ్వాసం సమయంలో మద్దతు ప్రకటిస్తే.. డిప్యూటీ మేయర్ విషయంలో టీడీపీ అనుసరించిన విధానంపై మండిపడుతున్నారు. జనసేనకు చెందిన 14 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎక్స్ అఫీషియో సభ్యుల్లో ఎవరు మేయర్ ఎన్నికకు దూరంగా ఉన్నా.. టీడీపీకి ఆ పదవి దక్కే అవకాశం లేదని గుర్తు చేస్తున్నారు. టీడీపీకి మేయర్ పీఠం దక్కేందుకు సహకరించిన తమకు డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా చేస్తుండడాన్ని జనసేన కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. ఇలాగైతే భవిష్యత్తులో కలిపి పనిచేసే అవకాశం లేదని అల్లిమేటం జారీ చేయాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఎమ్మెల్యేలు, ఎంపీలు సైతం ఈ సమావేశానికి గైర్హాజరవడం పట్ల జనసేన సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జనసేన అధినేత దృష్టికి తీసుకువెళ్లే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఇది జనసేనకు జరిగిన అవమానంగా ఆ పార్టీ భావిస్తోంది.

# కూటమి 'పంపకా'ల్లో తేడాలు వచ్చాయి!

- అందుకే కార్పొరేటర్లు దుమ్మా కొట్టారు!
- దోచుకోవడానికే మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు
- విధాన మండలి ప్రతిపక్ష నేత బొత్స విమర్శ



**విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్:** కూటమి నాయకుల పంపకాలలో తేడాలు వచ్చాయని అందుకే కొంతమంది కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ ఎన్నిక సమావేశానికి దుమ్మా కొట్టారని ఏపీ విధాన మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రజలను దోచుకోవడానికే అని విమర్శించారు. మేయర్ డిప్యూటీ మేయర్ పదవులు ప్రజలకు మేలు చేయడానికి కాదని వారి జేబులు నింపుకోడానికేనని వ్యాఖ్యానించారు. ప్రజలు ఈ విషయంలో ఆలోచన చేయాలని బొత్స సత్యనారాయణ సూచించారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక సమయంలో 20 మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారంటే వారిపై పార్టీకి పట్టు లేదని అర్థమవుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీలలో కూటమికి సంఖ్యాబలం లేకపోయినా అధికారాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకొని పదవులు లాక్కుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాలను సైతం బేఖాతరు చేసి రాజ్యాంగాన్ని కూటమిన్ నేతలు అభాసుపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ సంవత్సర కాలంలో వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయని బొత్స వివరించారు.

ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని మహిళలకు అనేక రకాలైన హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలన్నీ పక్కన పెట్టేసి మహిళలను మోసం చేశారని విమర్శించారు. హామీలు ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మహానాడు సాక్షిగా చంద్రబాబు చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలోని అనేక ప్రభుత్వం కార్యాలయాలు ఇన్చార్జిల పాలనలో పనిచేస్తున్నాయని దీనికి కూటమి నాయకులందరూ సిగ్గుపడాలని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వైఫల్యాలపై జనసేన బిజెపి నేతల వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు.




## .ఓఎల్ పురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాఆవిష్కరణ

**– ముఖ్య అతిథిగా రాష్ట్ర డీజీ పివి సునీల్ కుమార్ ఐపిఎస్**





**నర్సీపట్నం, మే 19, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మండలం ఓఎల్ పురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అంబేద్కర్ ఇండియా మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర డీజీ పి వి సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఓఎల్ పురం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన కార్యక్రమంలో భాగంగా భారీ అంబేద్కర్ విగ్రహమును డిజి పీవీ సునీల్ కుమార్ ఆవిష్కరించారు. రాష్ట్ర డిజి అంబేద్కర్ ఇండియా మిషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పివి సునీల్ కుమార్ మాట్లాడుతూ దళితవాడ పంచాయతీలు సాధించడానికి కృషి చేస్తున్నామని. తెలంగాణలో తండాలను పంచాయతీలుగా మార్చిన విధంగా ఏపీలో కూడా దళితవాడ పంచాయతీల సాధనకు అందరూ కృషి చేద్దామని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రచించకపోతే మనకోసం త్యాగం చేయకపోతే మనువాదులు చేతులలో కీలుబొమ్మలుగా మారిపోయేవారుమని ఆయన గుర్తు చేశారు. ఐఏఎస్ . ఐపీఎస్ లు. కూడా కుల వివక్షకు గురవుతున్నారని మనువాదుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిపోయారని ఆయన తన బాధను వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రాణ త్యాగం చేసి రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన గుర్తు చేశారు.అంబేద్కర్ స్మరించుకుంటూ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఓ యల్ పురం యూత్ నాయకుడు నాగేశ్వరరావును యువతను ఆయన అభినందించారు..విగ్రహదాత గుడబండి నాగేశ్వరరావు (జిఎన్ఆర్). మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి.విధసం కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న. అద్దేపల్లి గణేష్. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ్యా. దళిత నాయకులు. ఓ ఎల్ పురం యూత్ నాయకుడు చవల నాగేశ్వరరావు. ఓ ఎల్ పురం యూత్ నాయకులు పాల్గొన్నారు. యూత్ నాయకులు ప్రముఖులను ఘనంగా సత్కరించారు.

## భూమి సమస్యలు తక్షణం పరిష్కరించాలి

**: అధికారులకు ఆర్డీవో ఆదేశం**



**నర్సీపట్నం టౌన్ , మే 19, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించే భూ సంబంధమైన వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు . ఒకరి భూమి ఒకరికి వెళ్లకుండా జాగ్రత్తగా పరిశీలించి రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆర్డిఓ ఆదేశించారు. భూ సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిరగకుండా చర్యలు తీసుకోవడానికి అధికారులు ప్రయత్నం చేయాలని అన్నారు. సోమవారం నాటి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో దాదాపుగా భూ సమస్యలకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయి. రేషన్ కార్డులు , సంక్షేమ పథకాల కోసం ఫిర్యాదులు స్వల్పంగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పూడిమడక తీరంలో ఉత్సాహంగా మరదన్



**అచ్యుతాపురం, మే 19, మేజర్‌న్యూస్:** ఎం టి ఆర్ వై హిందూస్తాన్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అద్వర్యం లో ఏంటి డ్రగ్ అవేర్నెస్ బీచే రన్ అనేది ఈ రోజు మే 18 2025 న పూడిమడక నుచి సీత పాలెం బీచ్ మధ్య తీర ప్రాంతం లో నిర్వహించడం జరిగింది.ఈ బీచ్ రన్ లో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ఈ రన్ లో ఎం టి ఆర్ వై హిందూస్తాన్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఎం తులసి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా డ్రగ్స్ పై అవగాహన పెంచుకోవాలి అన్ని , డ్రగ్స్ అంట్టే ఒక్క మత్తు పదార్థ్మే కాదు మనం డైలీ ఉస్ చేసేయ్ వాటి లో మనకు తెలియని ఎన్నో డ్రగ్స్ మార్కెట్ లో ఉపయోగిస్తున్నారు అన్ని , వట్టికి దూరంగా ఉండాలి అన్ని తెలియజేసారు, మాస్టర్ ,రెడ్డి కృష్ణ గారు , హెచ్ఎం ప్రైమరీ స్కూల్ మోసయ్యపేట, నరేష్ , రగ్బీ కోచ్ వెంకట్ నిర్వహాక భృంధం అరుణ్ కుమార్, అప్పల రాజు మొదలైన వారు మెడల్ విన్నెర్స్ ను అభినదించారు.

## మండల టిడిపి అధ్యక్షున్ని అభినందించిన జిల్లా అధ్యక్షుడు



**మునగపాక, మే 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండలం నూతన అధ్యక్షులుగా ఎంపిక కాబడిన పెంటకోటవిజయ్ మిత్ర బృందం సోమవారం అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ పార్టీ అధికారం లో ఉండగా మండల పార్టీ అధ్యక్షులు గా కావడం చాలా గొప్ప విషయం అనీ ఎటువంటి గ్రూపులు, గొడవలు లేకుండా అందరినీ కలుపుకొని.. ఐకమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని, కార్య కర్తల కష్ట నష్టాలలో తోడుగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో %ూా% రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఆడారి జానకి, రాష్ట్ర తెలుగు మాహిళ కార్య నిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ, జిల్లా తెలుగు మహిళ కార్యదర్శి రేబాక మాలతి, అరబు పాలెం ఉపసర్పంచ్ దొడ్డి కృష్ణ, మునగపాక టిడిపి అధ్యక్షుడు దాడి శివ, కాండ్రేగుల శంకర్, నాయుడు, శరగడం నాగేశ్వరరావు, దాడి జగన్నాథ రావు తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి ఎంపీపీ-1గా 'పంచాడ' ఎన్నిక

**– సింహాచలం నాయుడును**

**అభినందించిన అధికారులు, వైసిపి నాయకులు**



**దేవరాపల్లి, మే 19, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ ఉపాధ్యక్షుడు (ఎంపీపీ-1)గా మామిడిపల్లి ఎంపీటీసీ పంచాడ సింహాచలం నాయుడు ఎన్నికయ్యారు. దేవరాపల్లి మండలంలో 17 మంది ఎంపీటీసీలు ఉండగా, వారిలో వైఎస్ఆర్సిపికి చెందిన 12 మంది ఎంపీటీసీలు హాజరయ్యారు. వైస్ ఎంపీపీ-1గా సింహాచలం నాయుడు ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారిణి ఎస్. మంజులవాణి ధ్రువీకరించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.వి.సువర్ణ రాజు, పరిపాలనాధికారి లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాడ సింహాచలం నాయుడును వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు, సర్పంచులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, జడ్పిటిసి కర్రి సత్యం, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు బూరె బాబురావు, వైస్ ఎంపీపీ-2 ఉర్రోకల గంగాభవాని, రొంగలి నారాయణమ్మ, సర్పంచులు చింతల సత్య వెంకట రమణ, కర్రి సూరి నాయుడు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

351/2025/SA/తేది 12-05-2025

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు కుమారి కురెళ్ళ రమా సత్యకుమారి, తండ్రి: కాశీ విశ్వనాధరావు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వే నెం. | ప్లాట్ నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 71-2D2B | 100 | 297 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయుటకు ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో,ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## మినీ మహానాడుకు వెళ్లిన దేవరాపల్లి టిడిపి శ్రేణులు

**దేవరాపల్లి, మే 19, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గం పరిధిలోని ఘాట్ రోడ్ జంక్షన్ లో సోమవారం జరిగే మినీ మహానాడుకు దేవరాపల్లి మండల టిడిపి శ్రేణులు తరలి వెళ్లారు. దేవరాపల్లి టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముదునాయుడు ఆధ్వర్యంలో దేవరాపల్లి మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాడుగులలో జరిగే మినీ మహానాడుకు అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ చైర్మన్ పోతల పాత్రునాయుడు, టిడిపి మాజీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, అల్లు శ్రీనివాసరావు, చల్లా నానాజీ, చల్లా తాతయ్యలు,



శెట్టి మంగరాజు, పూడి సత్యారావు, మతల రాజునాయుడు, గుల్లిపల్లి అర్జున్ తదితరులు ఉన్నారు.

# యోగా దినోత్సవానికి భారీ ప్రణాళిక

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, మే 19 , మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జూన్ 21న నిర్వహించనున్న యోగా డే కార్యక్రమాన్ని జిల్లాలో భారీ ఎత్తున నిర్వహించేందుకు తగిన ప్రణాళికను రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. యోగా డే, ఇతర అంశాలపై సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్ అధికారులతో మాట్లాడుతూ, విశాఖలో రికార్డు స్థాయిలో జరిగే యోగా డే వేడుకల్లో గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారని తెలిపారు. ఈ యోగా డే వేడుకలను జిల్లాలో విజయవంతం చేసేందుకు ఇప్పటినుంచే పకడ్బంధీగా ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. దీనిలో భాగంగా ఈ నెల 21న ప్రారంభ కార్యక్రమాన్ని రాజీవ్ క్రీడా మైదానంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఆరోజు ఉదయం భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలని, దీనికి జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని చెప్పారు. ఆరోజు నుంచి ప్రభుత్వం సూచించిన విధంగా నెల రోజులపాటు వివిధ రోజువారీ కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. జూన్ 21న యోగా డే కార్యక్రమాన్ని జిల్లా అంతటా వేలాదిమందితో నిర్వహిచేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. దీనికోసం జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో కమిటీలను వేయాలని ఆదేశించారు. ముఖ్యంగా పెద్ద ఎత్తున విద్యార్థులను, రైతులను, యువతను, మహిళలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. దీనికోసం ముందుగానే ఆయా వర్గాలను గుర్తించి, ఈ కార్యక్రమంలో పాల్గొనేవిధంగా వారి పేర్లను నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతీఒక్కరికీ సర్టిఫికేట్‌ను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెసి ఎస్.సేతు మాధవన్, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి చిట్టిరాజు, డిఎస్‌డిఓ ఎస్.వెంకటేశ్వర్రావు, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వరప్రసాద్, యోగా, నేచురోపతి వైద్యులు డాక్టర్ స్వప్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాలువలపై నిర్మాణాలు చేపట్టరాదు



**విజయనగరం కార్పోరేషన్, మే 19, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రధాన కాలవలతో పాటు చిన్న చిన్న కాలువల పైన ఎటువంటి నిర్మాణాలను చేపట్టరాదని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది ఈరోజు రింగ్ రోడ్డు, జగన్నాథ స్వామి ఆలయం,జమ్ము ప్రాంతాలలో ప్రధాన కాలువలో ఉన్న చెత్తను ప్రక్షాళన చేశారు. జెసిబిల సహాయంతో యుద్ధప్రాతిపదికన కాలువలలో పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి వేశారు. దీంతో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా మురికి నీరు ప్రవహిస్తోంది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రధాన కాలువలు, చిన్న చిన్న కాలువలు పైన నిర్మాణాలు చేపట్టడంతో కాలువలు పరిశుభ్రపరిచేందుకు అడ్డంకిగా మారుతోం దన్నారు. రోజువారి కాలువల్లో చెత్తలు తొలగించడానికి సిబ్బంది అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. కావున ఏ ఒక్కరూ కాలువలపై నిర్మాణాలను చేపట్టవద్దని సూచించారు. అలాగే కాలువలలో చెత్తాచెదారాలను వేయకుండా డస్ట్ బిన్ లను వినియోగించుకోవాలని చెప్పారు.

# ఎన్టీఆర్ విగ్రహా ఆవిష్కరణ



**విజయనగరం టౌన్ , మే19, మేజర్ న్యూస్ :** విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయం జంక్షన్ లో తెలు గుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నంద మూరి తారక రామారావు నూతన విగ్రహాన్ని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరిం చారు. అంతకుముందు తెలుగు దేశం పార్టీ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావాలి అనుకునే వారు ఎన్టీఆర్ సిద్ధాంతాలతో రావాలన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. రాజకీయాలకు సరి కొత్త నిర్వచనం ఎన్టీఆర్ అని ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున , పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు , పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



**రామభద్రపురం, మే 19, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఈ వేసవి కాలంలో గ్రంథాలయాలను వినియోగించుకొని విజ్ఞానం పెంపొందించుకోవాలని లైబ్రేరియన్ సత్యవాణి తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా విజ్ఞాన శాస్త్ర విశేషాలపై అవగాహన కల్పించారు. ఈ వేసవి కాలంలో విద్యార్థులు ఎక్కువగా పుస్తక పఠనం చేయాల ని, మానవ శరీరంలో వివిధ భాగాలు వాటి పనితీరు గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవాలన్నారు. మెదడుకు పదును పెట్టే ఆటలు ఆడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువరు విద్యార్థులు పాల్గొన్నారు.




# 'సూర్య' కథనాలతో కదిలిన యంత్రాంగం.!

## మురికి కాలువ కు శాశ్వత పరిష్కారం.!





**మెరకముడిదాం, మే 19, మేజర్ న్యూస్:** ఎట్టకేలకు ఎం.రావివలస గ్రామంలో మురుగునీటి కాలువకు మండలాధికారులు శాశ్వత పరిష్కారం చూపారు. మురుకు కాలవపై వస్తున్న వరుస కథనాలకు మండల మంచినీటి విభాగం యంత్రాంగం, మరియు మండల అధికారులు స్పందించారు. సోమవారం మేజర్ న్యూస్ లో ప్రచురితం కాబడిన **"ఈ దుర్గంధం కుళ్ళు కనిపించలేదా! ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా!"** అన్న కథనానికి స్పందించిన మంచినీటి విభాగం ఏ ఈ శివకుమార్, పంచాయతీ విస్తరణ అధికారి ఇద్దెబోని. విశ్వనాథం, ఇన్చార్జ్ ఎంపీడీఓ సుధాకర్ పట్నాయక్, గ్రామ కార్యదర్శి సంగమేశ్వర రావు, ఎం. రావివలస సర్పంచ్ పినింటి. బాల సీనియర్ బోర్ మెకానిక్ దేవుడు లు సోమవారం మరో సారి సంఘటనా స్థలానికి వెళ్లి మురుగు నీరు తొలగించే కార్యక్రమం నకు సత్వర చర్యలు చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన మురుగునీటి కాలువను తొలగింప చేశారు. ఇకపై ఇలాంటిది సంఘటన పునరావృత్తం కాకుండా, శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకున్నారు. భూమి లోపల నుంచి పైప్ లైన్ వేసి కాలువకు కనెక్షన్ ఇప్పించే కార్యక్రమంనకు శ్రీకారం చుట్టారు. ఇకపై ఏ విధమైన సమస్య తలెత్తకుండా, ప్రజలు ఆరోగ్య సమస్యలకు ముప్పు వాటిల్లకుండా చర్యలు తీసుకున్నామని ఏ ఈ శివకుమార్ , పంచాయతీ విస్తరణ అధికారి ఇద్దెబోని. విశ్వనాథంలు **"సూర్య మేజర్ న్యూస్"** కు తెలియజేశారు.

అనంతరం దుర్గంధం వెదజల్లకుండా ఉండేందుకు ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా బ్లీచింగ్, క్లోరినేషన్ చేయించారు. అనంతరం సర్పంచ్ పిన్నింటి. బాల, గ్రామ కార్యదర్శి సంగమేశ్వర రావు సమక్షంలో గ్రామ పెద్దలుతో పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవలసిన జాగ్రత్తలపై తమ వంతు సహకారం అందించాలని గ్రామస్తులును. ఏ ఈ శివకుమార్, విస్తరణ అధికారి విశ్వనాథంలు కోరారు. ఎట్టకేలకు ఎం. రావి వలస కొత్త వీధిలో కొన్ని సంవత్సరాలు నుండి సమస్యగా మారిన మురికి కాలువకు అధికారులు పరిష్కారం చూపించడంతో ఏ ఈ శివకుమార్ కు విస్తరణ అధికారి విశ్వనాథం, సర్పంచ్ బాల, కార్యదర్శి సంగమేశ్వర రావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రాట్యుటీ బకాయిలు చెల్లించని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**నెల్లిమర్ల, మే 19, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల జ్యూట్ మిల్లు రిటైర్డ్ కార్మికులకు సంబంధిత యాజమాన్యం గ్రాట్యుటీ బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ఈ మేరకు కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. 13 మంది రిటైర్డ్ కార్మికులు తమకు గ్రాట్యుటీ బకాయిలు చెల్లించాలని కోరుతూ సుమారు రెండేళ్ల క్రితం లేబర్ కోర్టును ఆశ్రయించారని చెప్పారు. వారికి అనుకూలంగా కోర్ట్ తీర్పును ఇచ్చిందన్నారు. అయితే జ్యూట్ మిల్లు యాజమాన్యం కోర్ట్ తీర్పును అనుసరించి బకాయిలు చెల్లించకపోవడంతో సదరు కార్మికులు ఆరు నెలల క్రితం కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. తీర్పును అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని నెల్లిమర్ల తహసీల్దార్ కు కలెక్టర్ ఆదేశించినట్లు తెలిపారు. అయితే ఇప్పటికీ కార్మికులకు న్యాయం జరగలేదని కలెక్టర్ దృష్టికి ప్రసాద్ తీసుకెళ్లారు. కార్మికులకు గ్రాట్యుటీ బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




## ప్రతి ఇంటికి మంచినీటి సరఫరాకు చర్యలు

### : మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, మే 19, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ ప్రజలకు ప్రధానంగా అవసరమయ్యే మంచినీటి సరఫరాకు తగు చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దానం ప్రాజెక్ట్ ద్వారా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘానికి ఇటీవల ప్రభుత్వం కేటాయించిన 5 ఎమ్.ఎల్.డి మంచినీటిని జంట పట్టణాలలో అన్ని వార్డులకు,అన్ని వీధులలో కూడా సరఫరా చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు.పలాస లో గల పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఏ.ఈ.లు,సచివాలయం ఎమినిటి కార్యదర్శులు,ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు,మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బందితో కమిషనర్ రామారావు సమావేశాన్ని నిర్వహించారు.పలాస నియోజకవర్గ శాసనసభ్యులు గౌతు శిరీష మరియు మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు ఆదేశానుసారం జంట పట్టణాలలో అన్ని వార్డులకు మంచినీటి పైపులైన్లను మరియు ఇంటింటికి మంచినీటి కుళాయిలను ఏర్పాటు చేయడానికి తగ్గట్టుగా సర్వేలను చేసి ప్రణాళికలను అందజేయాల్సిందిగా ఏ.ఈ లను,కార్యాలయ సిబ్బందిని మరియు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు.త్వరలోనే నిరంతరం మంచినీటిని దశలవారీగా ఇంటింటికి ఇవ్వటానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## వై ఆర్ పేట లో పేకాటరాయుళ్ళు అరెస్ట్

**కొత్తూరు, మే 19, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఎన్నిరామన్న పేట లో పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాట రాయుళ్ళు ను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ యం డీ అమీర్ అలీ ఒక ప్రకటన లో తెలియజేశారు.వారి వద్ద నుండి 5,670రూపాయలు స్వాధీనం చేసు కొన్నట్లు తెలిపారు.తనకు అత్యంత విశ్వాస వర్గీయలు ద్వారా వచ్చిన సమాచారం మేరకు సిబ్బంది తో వెళ్లి దాడి చేసి పట్టు కొన్నట్లు యస్ ఐ తెలియ జేశారు. పేకాట రాయుళ్ళు ను ఉపేక్షించేది లేదన్నారు.



## పలు కుటుంబాలకు తమ్మినేని పరామర్శ



**ఆమదాలవలస, మే 19, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇటీవల అనారోగ్యాలతో మరణించిన పలువురి కుటుంబాలను మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పరామర్శించారు. సోమవారం ఉదయం రెండవ వార్డు కృష్ణాపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మెట్ట రాజారావు కుటుంబాన్ని పరామర్శించి, సంతాపం తెలియజేశారు. అలాగే మిగిలిన వార్డుల్లో కూడా పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తపరుస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మెట్ట కృష్ణ, సురేష్, సనపల రవి, సనపల ధనంజయ్, హరీష్,రాజు, అనంత,మురళీ ఉన్నారు.

## వాతావరణ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### – జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశం



**శ్రీకాకుళం, మే 19, మేజర్‌న్యూస్:** భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో గ్రీవెన్స్ కు ముందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలిసి జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ పిడుగు పాటుకు సంబంధించి వాతావరణ శాఖ నుండి సమాచారం అందిన వెంటనే గ్రామ స్థాయిలో చేరే విధంగా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని తద్వారా జిల్లా అధికారులు తెలుసుకోవాలన్నారు. వ్యవసాయ, పశు సంపద, తోటలు, చెట్లు పడిపోవడం, విద్యుత్ లైన్లు దెబ్బ తినడం వంటి సమాచారం పై సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయ, పశు సంవర్ధక మత్స్య, ఉద్యానవన, విద్యుత్, రహదారులు మరియు భవనాల శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి వాతావరణ హెచ్చరికలు వచ్చిన వెంటనే సంబంధిత గ్రామాల్లో దండోరా, ప్రార్థనా స్థలాల్లో అందుబాటులో ఉన్న లౌడ్ స్పీకర్ల ద్వారా అనౌన్స్ చేయాలన్నారు. గత కొద్ది రోజుల్లో పశువులు, మనుషులు పిడుగుపాటుకు గురయ్యారని, అలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ ప్రారంభానికి ముందు జిల్లా అధికారులతో పెండింగ్ లో పిజిఆర్ఎస్ పై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో శ్రీధర్ రాజ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల కోసం

## జీరో సైన్స్ ల్యాబ్ పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభం

### – విద్యార్థులకు పైలట్ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరం

### – ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం, మే 19, మేజర్‌న్యూస్:** కేంద్ర విద్యాశాఖ అనుబంధ సంస్థ AICTE ఆమోదించిన జీరో సైన్స్ ఇంటరాక్టివ్ డిజిటల్ ల్యాబ్స్ ఇప్పుడు శ్రీకాకుళం నియోజకవర్గం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్‌ను ఎమ్మెల్యే గొండు శంకర్ చొరవతో, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అనుమతితో అమలు చేయడానికి ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు. శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో పైలట్ ప్రాజెక్ట్ ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం, ప్రతీ విద్యార్థి ఉన్నత శిఖరాలను చేరుకోవాలనే దృఢసంకల్పంతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నా యన్నారు. ఎడ్జ్ వన్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రాంకుమార్ రామదేవు మాట్లాడుతూ, సుమారు 5 సంవత్సరాల పరిశోధన ఫలితంగా, విద్యార్థుల్లో గణితం, సైన్స్ పట్ల భయం పోగొట్టి ఆసక్తిని కలిగించేలా ఈ జీరో సైన్స్ ల్యాబ్‌ను రూపొందించామన్నారు. మా ఈ ప్రయాణంలో మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఒరాకిల్ సంస్థల ప్రోత్సాహం మాకు ఎంతో సహాయపడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఒప్పంద భాగస్వామి సంస్థ సెర్వాయింట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధ్యక్షులు కొత్తకోట సత్య సాయి సంతోష్ కూడా పాల్గొన్నారు.

## విద్యార్థి భవన్లో పుస్తకావిక్రయాలు..

### – అడ్డుకున్న ఏబీవీపి నాయకులు

**నరసన్నపేట, మే 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విద్యార్థి భవన్ పాఠశాలలో పుస్తకాలు విక్రయాన్ని అడ్డుకున్న ఏబీవీపీ నాయకులు. సోమవారం నరసన్నపేటలో ఉన్న కొన్ని ప్రైవేటు పాఠశాల లను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు సందర్శించారు. అందులో భాగంగా విద్యార్థి భవన్ పాఠశాలలో పుస్తకాల విక్రయాన్ని పరిశీలించారు. పదో తరగతి పుస్తకాలు సుమారు 6000 నుండి 10000 రూపాయలకు విక్రయిస్తున్నారని తెలుసుకున్న ఏబీవీపీ నాయకులు ఆ పాఠశాల విక్రయిస్తున్న పుస్తకాలను స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయానికి తరలించారు. ప్రైవేటు పాఠశాలలు నిర్భయంగా పుస్తకాల విక్రయిస్తున్న పరిస్థితులను ఎంఈఓకు వివరించారు. విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించి నరసన్న పేటలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలు విక్రయాన్ని బహిరంగంగా నిర్వహించడంపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.ఇంకా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా సరే పుస్తకాలు విక్రయిస్తే విడిచి పెట్టేదిలేదని ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిగిలిపల్లి మదన్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, జస్వంత్, పవన్ కుమార్, దేవా మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.




**ఇదంతా మామూలే మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు::** మా పుస్తక విక్రయాలు ఆగవు..– ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ప్రతినిధులు. ఏబీవీపీ నాయకులు ప్రతిరోజు నరసన్నపేట పట్టణంలో ప్రైవేటు పాఠశాలలను సందర్శించి పుస్తకాల అమ్మకాలు నిర్వహిస్తున్న పాఠశాలలను గుర్తించి మండల విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. దీనిని పెద్దగా పట్టించుకోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, ఇది ప్రతి ఏటా జరుగుతున్న తంతుగానే పరిగణిస్తున్నాయి. ఇది ప్రతి సంవత్సరము మామూలే ఇలా ఏబీవీపీ వాళ్ళు వస్తారు వెళ్ళిపోతారు. కానీ మా అమ్మకాలు యధాస్థితిగా కొనసాగుతాయని ఒక ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల వారు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు మాకు మా పాఠశాలకు నష్టాన్ని కలిగించవని, మా పుస్తకాల అమ్మకాలు ఎవరో అడ్డుకోలేరని, ఇదేం పెద్ద విషయం కాదని ఆ పాఠశాలలవారు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్ని బాలల హక్కుల చట్టాలున్నా, విద్యా హక్కు చట్టాలు ఉన్న మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని, ఇలాంటివారు ఎంతమంది వచ్చినా పుస్తకాల అమ్మకాలు అడ్డుకోలేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు ఏం చేస్తారనేది వేచి చూడాలి.

## పిజిఆర్ఎస్ కు 75 అర్జీలు




**శ్రీకాకుళం, మే 19, మేజర్‌న్యూస్:** అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు. 75 అర్జీలు స్వీకరించగా ఇందులో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఎపి హౌసింగ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామీణాభివృద్ధి, వాటర్ రిసోర్సెస్, ఎడ్యుకేషన్, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజా, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్ లు ఉండగా, ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ ఫిర్యాదు పరిష్కార వివరాలు

## 1100 నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చు

### అర్జీలు Meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మే 19, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కృత్రిమ ఆవాసాలను సముద్రంలోకి విడుదల చేసిన మంత్రి అచ్చం నాయుడు





**విశాఖపట్నం, రీజినల్ బ్యూరో చీఫ్:** సముద్ర జలాల్లో మత్స్య సంపదను మరింతగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న చర్యలు చేపడుతోందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి కింజరపు అచ్చంనాయుడు తెలియజేశారు. ఇందులో భాగంగా సోమవారం ఆయన ఎండాడ సముద్రతీరంలో కృత్రిమ ఆవాసాలను విడుదల చేశారు. వీటి వలన మత్స్య సంపద పెరిగి మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడుతుందని చెప్పారు ఉత్తరాంధ్ర సముద్రతీరాల వెంబడి తొలి దశలో 22 కృత్రిమ ఆవాస యూనిట్లను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలోని సముద్ర తీర ప్రాంతాలు అన్నింటిలో వీటిని ఏర్పాటు చేస్తామని అచ్చంనాయుడు వివరించారు. భవిష్యత్తులో మత్స్యకారులకు జిపిఎస్, ఎకోసౌండర్ బోట్లు, ఇంజన్లను సబ్సిడీ ధరపై సరఫరా చేస్తామని చెప్పారు. ఇది ఇలా ఉండగా పెండింగ్లో ఉన్న డీజిల్ సబ్సిడీ, ఎక్స్గ్రేషియా చెల్లింపులకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు.

# ఏపిఓగా బాస్ ఈజ్ కమింగ్ .! ఉపాధి ఏపీఓగా కామేశ్వరరావు

### కామేష్ రీ ఎంట్రీపై క్షేత్ర, సాంకేతిక సహాయకుల గుండెల్లో దడ..

**మెరకముడిదాం మే 19 మేజర్ న్యూస్:** రానను కొన్నారా! రాలేననుకున్నారా ! ఐ యాం కమింగ్ ! అంటూ మెరకముడిదాం మండల ఉపాధి హామీ పథకం ఏపీఓగా కామేశ్వర రావు ' రీ 'ఎంట్రీ ఇచ్చారు. ఆయన మెరకముడిదాం ఇన్చార్జి ఏపీఓ గా విధుల్లో శనివారం చేరారని తెలిసింది. ఈయన ఇది వరకు ఇక్కడ సుదీర్ఘ కాలం పని చేసిన వారే కావడం విశేషం . అయితే ఎందుకో, ఏమోగానీ ఈయన 'రీ' ఎంట్రీ సమాచారం తెలిసి మండల ఉపాధి హామీ కార్యాలయం సిబ్బంది ఒక్క సారిగా ఉలిక్కిపడింది. ఇప్పటికే అభద్రతా భావంతో, ఉద్యోగ భద్రత లేకుండా ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్న ఉపాధి హామీ సిబ్బందికి ఇప్పుడు ఉన్న ఆ కొద్దిపాటి ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని క్షేత్ర , సాంకేతిక సహాయకులు లోలోన బెంబేలెత్తుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అతి కొద్ది రోజుల్లో రెండు, మూడు క్షేత్ర సహాయకులు పై వేటు పడక తప్పదని విశ్వసనీయ సమాచారం. పరిస్థితులు చూస్తుంటే అవుననే అంటున్నారు. ఈ తాజా పరిణామం ఇక్కడి ఉపాధి హామీ పథకం కార్యాలయం సిబ్బందికి "మూలిగే నక్కపై తాటిపండు పడ్డ" చందమవుతోంది. మొత్తానికి మండలంలోని ఉపాధి హామీ పథకం ఉద్యోగులకు కాలం కలసి రాలేదనే చెప్పాలి. దీనికి కారణాలు అనేకం ఉన్నాయి. మండలంలో ఉపాధి సిబ్బందిపై ఎక్కడో ఓ చోట రోజుకో



ఎంక్వైరీ జరుగుతూనే ఉంది. ఇప్పటి వరకూ విచారణ అధికారులకు శిరోభారంగా మారి వారు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. అయితే వీటన్నిటికీ విరుగుడు కోసం ఆ ఏపీఓను రంగంలో కి దించుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుతం మండలంలో ఇప్పటికే ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. కొండ లావేరు ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్స్ లో ఉన్నాడు. మరో ఫీల్డ్ అసిస్టెంట్ పై అభియోగాలు రావడం తో విచారణ జరిపించి, నిర్ణయాన్ని హెూల్డ్ లో ఉంచారు. ఇంకో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆన్ లైన్ పిర్యాదు పెండింగ్ లో ఉంది. ఇంకో బిల్లలవలస ఫీల్డ్ అసిస్టెంట్ స్వచ్ఛంద పదవీ విరమణకు సిద్ద పడినట్లు సమాచారం. బతిమాలో బామాలో ఆ ఫీల్డ్ అసిస్టెంట్ ను ప్రస్తుతానికి విధుల్లో ఉంచినట్లు తెలిసింది. ఆయన కూడా ఏ క్షణాన విధులు నుండి తప్పు కుంటాడో ఎవ్వరికీ తెలియదు. ఇలా ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు అంటేనే దిన దిన గండం గా మారాయి. ఇక సాంకేతిక సహాయకుల విషయానికి వస్తే , వారిపై ఇంతవరకూ వేటు పడక పోయినా, ఇకపై ఏ రోజు ఎలాంటి ఉపద్రవం ముంచుకు వస్తుందోనని వారు కూడా యిష్టంగా ఉంటూ, అయిష్టంగానే ఉద్యోగం చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు తెలుస్తోంది.

**అక్కడలా.. ఇక్కడలా..**


మండలంలో అతి ముఖ్యమైన రెవిన్యూ కార్యాలయం ఇప్పటికే " ప్రజా అవసరాలకు" దూరమైనట్లు విమర్శలు గుప్పమంటున్నాయి. అనాలోచిత నిర్ణయాల తో నిర్ణయాల తో నాయకులు తీసుకువచ్చిన ఆ అధికారి, ప్రతి పక్షానికే కాదు, అధికార పార్టీ నాయకులకు కొరక రాని కొయ్యలా తయారయ్యి పట్ట పగలే నాయకులకు చుక్కలు చూపిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. పనులు కోసం రెవిన్యూ కార్యాలయం కు వెళితే పొమ్మంటున్నారని మండల సమావేశంలో సభ్యులు మొరపెట్టుకున్నా సంఘటనలూ ఉన్నాయి. అర్జీ దారులే కాదు, అధికార, ప్రతి పక్ష పార్టీ కేడర్ యావత్తు ఆ కార్యాలయానికి వెళ్లడం ఎప్పుడో మానేసారు. కార్యాలయం మొఖం చూడడానికే ఇష్ట పడక, అధిష్టానం కు చెప్పుకోలేక గుర్రుగా ఉన్నారు. అది చాలదన్నట్లు "సేమ్ టు సేమ్ సీన్ రిపీట్" ఉపాధి హామీ కార్యాలయం లో ఎవరికీ తెలియకుండా జరుగుతున్న ఈ కొత్త ఏపీఓ వ్యవహారం లో పార్టీ కేడరుకు ఇబ్బంది కలిగించే అవకాశాలున్నాయని గుస గుసలు వినిపిస్తున్నాయి. అటు తిరిగి, ఇటు తిరిగి ఈ పరిణామాలు ఎటు వైపు దారి తీస్తాయో తెలియదు. "మండల రెవెన్యూ కార్యాలయంలో అప్పుడు అలా" – "ఉపాధి కార్యాలయంలో ఇప్పుడు ఇలా" ఏరి కోరి తెచ్చుకున్న వారు" ఏకు మేకైతే" ఇక పనులైయ్యేది ఎలా? మరో మండల రెవెన్యూ కార్యాలయంలా "ఉపాధి హామీ కార్యాలయం మారకుండా చూడాలని, మండల ప్రజానీకం అధికార పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తోంది.

## వేసవి విజ్ఞాన తరగతులను వినియోగించుకుంటున్న విద్యార్థులు



**బాడంగి,మే 19, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీ కార్య దర్శి వారి ఆదేశాల మేరకు బాడంగి మండలం ప్రజలు, విద్యార్థులు, యువత అన్ని రంగాల్లో అభివృద్ధి లక్ష్యంగా వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించబడుతున్నాయి. ఈ తరగతులను గ్రంథాలయాధికారి ఆర్. దుర్గా ప్రసాద్ , పింద్రంగి వలస ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. రవి బాబు ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుండి జూన్ 6 వరకు 40 రోజుల పాటు చేపట్టారు. ఈ తరగతులలో భాగంగా సోమవారం ఉపాధ్యాయురాలు లక్ష్మీ పార్వతీ విద్యార్థులకు గణిత ట్రిక్స్, యోగా ప్రాముఖ్యత, విధానాలు మరియు దాని ద్వారా పొందే లాభాల గురించి స్పష్టంగా వివరించారు. అలాగే వై. రవి బాబు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ బోధనతో పాటు నేటి పోటీ ప్రపంచంలో మానవతా విలువలతో జీవించాల్సిన విధానం గురించి చర్చించారు. గ్రంథాలయాధికారి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, చిన్నారులలో పఠన అలవాట్లు పెంపొందించేందుకు, మానసిక ఉత్సాహాన్ని మెరుగుపరచేందుకు గ్రంథాలయంలో ఖో ఖో, కబడ్డీ వంటి ఆటలతో పాటు అనేక అభ్యాస కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గ్రంథాలయంలో దినపత్రికలు, వారపత్రికలు, పోటీ పరీక్షల పుస్తకాలు, ప్రత్యేకంగా డిఎస్సీ, ఇతర పోటీ పరీక్షల కోసం ఆన్లైన్ మార్క్ టెస్టుల కోసం కంప్యూటర్ సౌకర్యం అందుబాటులో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నేడు 64 మంది విద్యార్థులు సద్వినియోగం చేసుకున్నారని, విద్యార్థులు గ్రంథాలయం పట్ల ఆసక్తి కనబరిచేలా ఈ తరగతులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

## అధిష్టాన నిర్ణయమే శిరోధార్యము: ఎమ్మెల్యే వంశీకృష్ణ




**విశాఖపట్నం, మే 19( మేజర్ న్యూస్):** సోమవారం విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌గా దల్లి గోవిందరెడ్డి ని ప్రకటించిన నేపధ్యంలో 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ , డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే వంశీని కలిశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నలుగురితో కూడిన సభ్యులను డిప్యూటీ మేయర్ గా పరిశీలినలో తీసుకొని, వారిలో ఫైనల్ గా ఇద్దరిలో ఒకరిని అధిష్టానం షీల్డ్ కవర్ లో పంపించారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పార్టీ అధిష్టానం ఆదేశాలను గౌరవిస్తూ, పార్టీ నిర్ణయం శిరోధార్యంగా , పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. అనంతరం డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డికి 43 వార్డ్ కార్పొరేటర్ ఉషశ్రీ శుభాకాంక్షలు తెలిపారు.

# వైసీపీలో నైరాశ్యం.. తగ్గిన ఉత్సాహం

- **ప్రభుత్వ వ్యతిరేకతను క్యాష్ చేసుకోని దైన్యం**
- **నాయకుల తీరుపై కేడర్ అసహనం**
- **ఒంటిచేత్తో చిన్నశ్రీను ఒంటరిపోరాటం**
- **తీరుమారకుంటే తప్పదు భారీ మూల్యం**

**విజయనగరం బ్యూరో , మే 19, మేజర్ న్యూస్ :** జిల్లాలో వైసీపీ నేతల తీరు శ్రేణుల్లో ఆయోమయాన్ని నింపుతోంది. నాయకుల నైరాశ్యం కేడర్ను ఆగ్రహానికి గురి చేస్తోంది. ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను పట్టించుకోని నాయకుల తీరుపై అసంతృప్తి పెల్లుబుకుతోంది. పార్టీ జిల్లా అధ్యక్షుడు చిన్నశ్రీను ఒంటిచేత్తో పోరాడుతున్నా అది ఒంటరిపోరాటంగానే మిగులుతోంది జిల్లాలో స్థానిక సంస్థలు 90 శాతం వైకాపా ప్రాబల్యంలోనే ఉన్నాయి. 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వీరవిహారానికి టీడీపీ చెల్లాచెదురైంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 926 పంచాయతీ లకుగాను 768 స్థానాలను కైవసం చేసుకొని క్షేత్రస్థాయిలో పాతుకుపోయింది. అలాగే, మొత్తం 487 ఎంపీటీలకు గాను 389 వైసీపీ ఖాతాలో జమయ్యాయి. 34 ఎంపీపీలు, 34 జెడ్పీటీసీలు ఫ్యానుపార్టీకే దఖలుపడ్డాయి. విజయనగరం నగరపాలక సంస్థ, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు మున్సిపాలిటీలతోపాటు నెల్లిమర్ల నగర పంచాయతీలూ ఆపార్టీకి దాసోహమయ్యాయి. అత్యంత ప్రతిష్టాత్మక జిల్లాపరిషత్ పీఠంపైనా వైసీపీ కేతనం ఎగిరింది. ఇలా గల్లీనుంచి జిల్లావరకు అప్రహితంగా సాగిన వైసీపీ జైత్రయాత్రతో టీడీపీ కకావికలమై కళావిహీనమైపోయింది.



### కుంభస్థలంపై తెదేపా కన్ను :

మొన్నటి ఎన్నికల్లో అధికారంలోకి రావడంతో అదే ఊపులో స్థానిక సంస్థల్లో పట్టుసాధించేందుకు దూకుడు ప్రదర్శిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అవిశ్వాస ఉదంతాలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఈ క్రమంలో జిల్లాలో కూడా మెజార్టీ స్థానిక సంస్థల్లో టీడీపీ జెండా ఎగిరేలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. ఈనేపథ్యంలో అన్నిరకాల అస్త్రశస్త్రాలు సిద్ధం చేసుకుంటోంది. పంచాయతీ నుంచి జెడ్పీ పీఠం వరకూ కైవశం చేసుకునేలా కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. కొన్నాళ్లుగా తెరవెనుక నుంచి సిద్ధంచేస్తున్న యాక్షన్ ప్లాన్ తో త్వరలోనే కార్యక్షేత్రంలోకి దిగేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది.

### వైసీపీలో సన్నద్ధత ఏదీ?:

అతి విశ్వాసమో, అభద్రతా భావమో తెలీదుగాని, వైసీపీలో స్థానిక సమరంపై సన్నద్ధత కనిపించడంలేదు. ఒన్ మేన్ ఆర్మీలా చిన్నశ్రీను ఒక్కరే ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఐదేళ్లపాటు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా వెలిగినవారు ఎందువల్లనో మౌనముద్రలో ఉన్నారు. ప్రజాక్షేత్రంలో పత్తా ఉండడం లేదు. కార్యకర్తలకు కనుచూపు మేరలో కనిపించడం లేదు. సమస్యలు చెప్పుకోడానికీ కేడర్ దిక్కులేకుండా పోయింది. దీంతో వారంతా తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. హామీలు అమలులో పిల్లిమొగ్గలు కారణంగా కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంటే, సదరు నేతాశ్రీలకు ఏమీ పట్టడంలేదు. కనీసం మీడియా ద్వారానైనా ప్రజల తరపున గళం విప్పే నాథుడు లేకుండా పోయారు. మండలస్థాయి నాయకులైనా క్రియాశీలంగా లేకపోవడం ఆశ్చర్య పరుస్తోంది. మండల పరిషత్తులు తమ ఆదీనంలోనే ఉన్నా వారిలో బయటకు కనిపించని అభద్రతా భావం ముసురుకుంది. నేతల నిర్లిప్తతపై విసుగు చెంది ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో నాయకులు, కార్యకర్తలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోగా, వారిని చూసి మరికొందరు అదేబాటలో వెళు తున్నారు. ఇదిలాగే కొనసాగితే, స్థానిక ఎన్నికల నాటికి పార్టీ ఉనికికి ఇబ్బంది ఎదురయ్యే అవకాశముంది. స్థానిక ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోతే వైసీపీ సమీప భవిష్యత్తులో కష్టాల్లో పడే ప్రమాదముంది.

### చిన్నశ్రీను భవితవ్యంపై ప్రభావం :

జిల్లాపరిషత్ చేజారితే చిన్నశ్రీను రాజకీయ భవితవ్యం అగమ్యగోచరంగా మారుతుంది. విభజిత విజయనగరం జిల్లాలో పార్టీకి ఆయనే ఏకవీర. ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నెన్నో కష్టాలు నష్టాలను తట్టుకుంటూ వైసీపీకి జిల్లాను కంచుకోటగా మలిచారు. స్థానిక ఎన్నికలు వైసీపీకి ఎంత అవసరమో, వైసీపీకి చిన్నశ్రీను అంతకుమించిన అవసరముందని నాయకులు గ్రహించాలి. స్థానిక ఎన్నికల్లో పునరధికారమే లక్ష్యంగా సన్నద్ధం కావాల్సిన సమయమిది. ప్రభుత్వ తీరుపై విసుగుచెందిన ప్రజలు కూడా వైసీపీని ఆశీర్వదించేందుకు ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు వైసీపీ భవిష్యత్తు నాయకుల చేతుల్లో ఉంది. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసేందుకు కార్యకర్తలు సదా సిద్ధంగా ఉన్నారు. ఇప్పుడున్న పట్టును నిలుపుకోకపోతే ఇంకెప్పటికీ కోలుకోలేని నష్టాన్ని చూడాల్సి ఉంటుందని గ్రహించి, నేతలు ఇప్పట్నుంచే సమరోత్సాహంతో ముందుకురికితే అసాధ్యాన్ని సుసాధ్యం చేయడంలో చేయితిరిగిన చిన్నశ్రీను సారధ్యంలో వైసీపీ మళ్ళీ విజయబావుటా ఎగురవేయడం ఖాయమని విశ్లేషక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## చలివేంద్రం ఏర్పాటు



**గుమ్మలక్ష్మీపురం, మే 19 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం గ్రామపంచాయతీ మెయిన్ రోడ్డు వద్ద గ్రామ సేవాదళ్ బోటు లక్ష్మీనారాయణ ప్రోత్సాహంతో, ప్రముఖ వ్యాపారి కోరాడ మన్మధ సహకారంతో గ్రామస్తులు పెద్దలు గుమ్మడి శశిదేవి, కొనిస సూర్యప్రకాశరావు, కొమ్మనబిల్లి గౌరీశంకర్రావు, మరియు యుగంధర్ ప్రిన్సిపల్ ఆర్థిక సాయంతో ప్రజల దాహం తీర్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బొత్తాడ గౌరీ శంకర్రావు, మాజీ సర్పంచ్ ప్రేమానందం మరియు ఉప సర్పంచ్ కిషోర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులు



**సీతానగరం మే 19 మేజర్ న్యూస్:** మండలం లోబూర్జ, బుడ్డిపేట, చినబోగిల గ్రామాల్లో పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి సభ గవర వెంకటరమణ గారు నివాళులర్పించారు, అనంతరం సిపిఎం మండల నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా పుచ్చలపల్లి సుందరయ్య గుర్తింపు పొందారని కొనియాడారు. స్వాతంత్రోద్యమ కాలంలోనే స్వాతంత్ర పోరాటంతో పాటు ప్రజా సమస్యలను, సామాజిక సమస్యలను నిర్దిష్టంగా పరిశీలించి ప్రజా ఉద్యమాలను నిర్మించిన మహోన్నతమైన వ్యక్తి సుందరయ్య అని కొనియాడారు,చిన్ననాటి నుండే కుల వివక్ష, అంటరానితనం ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించిన వ్యక్తని కొనియాడారు.. చారిత్రాత్మకమైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సుందరయ్య దని కొనియాడారు ... దేశ సమగ్రత సమైక్యతను కాపాడేందుకు మతోన్మాద ప్రమాదాన్ని 70 వ దశకం లోనే గుర్తించి మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చిన దూర దృష్టి కలిగిన రాజకీయ వేత్త సుందరయ్య అని కొనియాడారు... పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకై ఆయన ఆదర్శాలతో ప్రజా ఉద్యమాలను నిర్మించాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో బొరపరెడ్డి అప్పారావు, సిహెచ్. కృష్ణారావు,మర్రాపు సింహాచలం పాల్గొన్నారు.

## ఉపాధి హామీ వేతనదారులకు టార్పాలిన్‌లు వితరణ



**బాడంగి, మే 19, మేజర్ న్యూస్:** లక్ష్మీపురం,ఎరుకులపాకల గ్రామానికి చెందిన ఉపాధి హామీ వేతనదారులు కు గత ప్రభుత్వం నుంచి నేటి వరకు కూడా సుమారుగాగత మూడు సంవత్స రాలుగా ప్రభుత్వం ఉపాధిహామీ వేతన దారులకు ఎటువంటి పనిముట్లు పంపిణీ చేయకపోవడం వలన ఈ నేపథ్యంలో తీవ్ర ఎండల మధ్య వడదబ్బుతో చెరువు పనులు చేస్తూ బాధపడుతున్న వేతనదారుల పరిస్థితిని గమనించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ గజరాయుని వలస ఎంపీటీసీ పాలవలస గౌరు మానవత్వాన్ని చాటుకున్నారు.వారికి కనీస సౌకర్యాలు అందించాలన్న సంకల్పంతో సోమవారం తన స్వంత నిధులతో ఐదు గ్రూపులకు చెందిన ఉపాధి హామీ వేతనదారులకు ఐదు టార్పాలిన్‌లను పంపిణీ చేశారు. వేతనదారులు పనిచేస్తున్న చెరువు వద్దకే స్వయంగా వెళ్లి ఈ టార్పాలిన్‌లను అందజేశారు.తీవ్ర వడదబ్బులో వేతనదారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, వారికి అతి తక్షణ ఉపశమనం కలగాలన్న ఉద్దేశంతో ఈ మంచి పని చేశారు. ఎంపీటీసీ పాలవలస గౌరు ఔదార్యాన్ని అభినందించిన వేతనదారులు ఆయన కు కృతజ్ఞతలు తెలిపారు.

## నవధాన్యాలతో భూమిసాగు



**రామభద్రపురం, మే 19( మేజర్ న్యూస్):** రైతులు ఈ సీజన్లో నవధాన్యాలు సాగుచేయడం ద్వారా భూమి సారవంతంగా తయారవుతుందని ప్రకృతి వ్యవసాయాధికారి సూర్యలక్ష్మీ తెలిపార 3. మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో సోమవారం రైతు సేవా కేంద్రం వద్ద ఈ నవధాన్యాల సాగుపై రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడ ఎతూ నవధాన్యాల సాగువలన నేలగుల్లబారి వానపాములు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అలాగే జీవవైవిద్యం పెరగడంతో పాటు సేంద్రీయ కార్బన్ శాతం కూడా పెరుగుతుందన్నారు. అలాగే దీనివలన పంటల్లో కలుపు తప్పగడమే కాకుండా పంటల్లో దిగుబడులు కూడా పెరుగుతాయని తెలిపారు. అందువలన ప్రతీరైతు సీజన్లో పాలంలో నవధాన్యాలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకుడు, రొంపల్లి ఎంపీటీసీ భవిరెడ్డి శంకరరావు, భవిరెడ్డి వెంకటరావు, విఏఏ కొండలరావు, మహిళా రైతులు అధికంగా పాల్గొన్నారు. అనంతరం రైతులకు నవధాన్యాల సాగు ప్యేకెట్లను ఉచితంగా అందించారు.

## ఘనంగా రాజమ్మతల్లి వారోత్సవాలు.. పాల్గొన్న ఎమ్మెల్యే మాధవి



**నెల్లిమర్ల, మే 19, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలంలోని కొండ గుంపాం గ్రామంలో రాజమ్మతల్లి వారోత్స వాలు ఘనంగా నిర్వ హించారు. ఆదివారం ఉదయం గ్రామ పురవీ ధుల్లో రాజమ్మ తల్లికి మొక్కిన ఎన్నుపోతు తల్లిని ఊరేగించారు. సాయంత్రం 4 గంటలకు ఘటాలు ఊరేగిం చారు. ఘటాలు ఊరేగింపులో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. రాత్రి రాజమ్మతల్లికి గ్రామస్తులు పసుపుకుంకాలు సమర్పించారు. గత ఆదివారం ప్రారంభమైన రాజమ్మతల్లి వారోత్సవాలు సోమవారం కనుమతో ముగిశాయి. కొండగుంపాం వారోత్సవాల కార్యక్రమానికి ఆదివారం రాత్రి ఎమ్మెల్యే లోకం నాగమాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రాజమ్మల్లికి పూజలు నిర్వహించారు. రాజమ్మతల్లి ఘటాన్ని మోశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ, సర్పంచి పతివాడ అప్పన్న, కూటమి నాయకులు పతివాడ గోవిందరావు, మొయిద లక్ష్మణరావు, వైస్ సర్పంచి మీసాల ఆదినారాయణ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు, వరద గోడలు మంజూరు చేయండి



**సీతంపేట, మే 19, మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం నిర్వహించారు. పుబ్బాడ గ్రామానికి చెందిన కె.పద్మ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.కొత్తూరు మండలం రెల్లిగూడ గ్రామానికి చెందిన బంగారమ్మ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.రాజమానుగూడ గ్రామానికి చెందిన సవర చిన్నారావు వరద గోడ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. చాపరాయిగూడ గ్రామానికి చెందిన సవర నవీన్ 1బి అడంగల్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. కుంభీ గ్రామానికి చెందిన కూరంగి రామారావు త్రాగునీటి బోరు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. మందస మండలం పెడంగో గ్రామానికి చెందిన మజ్జి ఫకీరు సబ్సిడీపై ట్రాక్టర్ మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. కొత్తూరు మండలం గదబపేట గ్రామానికి చెందిన పైల వెంకటరావు అటవీ పట్టా మంజూరు చేయాలనివినతిపత్రంసమర్పించారు.రాయిమానుగూడ గ్రామానికి చెందిన సవర దీపిక గ్రామానికి సిసి రోడ్డు మరియు వీధిలో సిసి రోడ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కొత్తూరు మండలం నివగాం గ్రామానికి చెందిన రాజేశ్వరరావు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. రాయిమానుగూడ గ్రామస్థులు గ్రామానికి త్రీఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతిపత్రం సమర్పించారు.మెట్టుగూడ గ్రామానికి చెందిన ఆరిక సురేష్ వీధి కాలువలు మంజూరు చేయాలని ప్రతిపత్రం సమర్పించారు.అడ్డంగి గ్రామానికి చెందిన సవర మంగయ్య పవర్ వీడర్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ ప్రసన్న కుమార్, వెలుగు ఏపీడి, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి వేతనదారులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ




**గరుగుబిల్లి, మే19, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొం టున్న వేతనదారులు వడ దెబ్బకు గురికాకుండా కాకుండా ఉండేలా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందని మండల పరిధి లోని గొట్టివలస గ్రామ పంచాయతీ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణ అన్నా రు. మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతనదారులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.అనంతరం క్షేత్ర సహాయకులు సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొం టున్న వేతనదారులు వడదెబ్బకు గురికాకుండా ఉండేలా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిం దన్నారు.ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశాలలో తాత్కాలికంగా నీడ నిమిత్తం అవస రమైన చర్యలు చేపట్టడం జరిగిందని క్షేత్ర సహాయకులు సూర్యనారాయణ పేర్కొన్నారు.

## మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 19, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురంలో సోమవారం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రారంభించారు. వేసవి దృశ్య ఈ మజ్జిగ చలివేంద్రం ప్రయాణికులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కడ్రక కళావతి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, బిజెపి మండల కన్వీనర్ పెద్దింటి దివాకర్, నాయకులు వెంపటాపు భారతి, మండంగి భూషణ్, దొరబాబు, అప్పలస్వామి, భాస్కర్ రావు, ప్రసాద్, గౌతమ్, రామారావు, రాజేష్, చిన్న, మన్మధ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



**కురుపాం, మేజర్ న్యూస్ మే19.** కురుపాం మండలం గుజ్జువాయి పంచాయతీ లో చాలా దశాబ్దాలుగా గుజ్జువాయి నుండి డేరింగ్ పాడు గ్రామం రోడ్డు కు 2.09కిలో మీటర్లు రోడ్డు.2.కోట్ల ల 84 లక్షలతో మంజూరి అయిన రహదారికి . శాసన సభ్యులు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కొబ్బరి కాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట లాడుతు . ఈ రోడ్డు వేసినప్పుడు ప్రజలు కూడా నాణ్యము గా రోడ్డు వేయించు కొనే బాధ్యత మీ పైన కూడా ఉంది అని ప్రజలు ను ఉద్దేశించి మాట లాదినారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికా రులు వచ్చారు. ఎఎంసీ చైర్మన్ కడ్రక కళావతి యొవగళం అదికార ప్రతినిధి కోలా రంజిత్ నియోజక వర్గ మహిళా కార్యదర్శి వెంపటాఫు భారతి మండల కన్వీనర్ కొండయ్య.శంకరరావు సర్పంచ్ నాగేశ్వరావు సుబ్బలక్ష్మి మరియు తెలుగు దేశం జన సేన మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆ గ్రామ పంచాయతీలో ప్రజలు హాజరు అయినారు .





## మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





పార్వతీపురం, మే 19, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పీజీఆర్ఎస్)లో వచ్చిన సమస్యలను మానవతా దృక్పథంతో ఆలోచన చేసి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి 108 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడి ఎం.సుధారాణి భాగస్వామ్యం అయ్యారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ నందు నమోదు చేయడం జరుగుతుందని, సమస్య పరిష్కారం ఏ దశలో ఉందో సెల్ ఫోన్ కి మెసేజ్ ద్వారా అర్జీదారునికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కావున అర్జీల పరిష్కార ప్రక్రియలో ఎటు వంటి పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపా లని, అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. పీజీఆంఎస్ నిర్వహణ తీరు పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించాలని, దానికి క్షేత్ర స్థాయి అధికారుల నిరంతర సమన్వయం అవసరమని కలెక్టర్ హితవు పలికారు. లిపీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల వివరాలులిపార్వతీపురం మండలం జగన్నాథపురం గ్రామ యువత పోటీ పరీక్షలు కొరకు సన్నద్ధమయ్యేలా అవసరమైన పుస్తకాలను ఏర్పాటుచేయలని కోరుతూ ఆర్.ప్రవీణ్, ఇతరులు వినతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు.సాలూరు మండలం గున్నమామిడివలస గ్రామంలో ప్రస్తుతం ఉన్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్.లోకేష్ అర్జీని అందించారు. పాచిపెంట మండలం గంగన్నదొరకోనవలస గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్, కాలువల నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ. 5 లక్షల నిధులను మంజూరు చేసినప్పటికీ గ్రామ సర్పంచ్, ఎంపీడీఓ అనుమతులు మంజూరు చేయడం లేదని, కావున అనుమతులు మంజూరుపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు.తోటపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ పాయింట్ ఏర్పాటుచేసి స్థానిక ఉపాధి కల్పించాలని జి.చిరంజీవి,తోట ప్రసాద్, అల్లు సురేష్, సిమ్మిడి రాజేష్ వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే నెం. 1-1లో గల తనకు చెందిన 18 ఎకరాల జిరాయితీ భూమిని వేరే వారు ఆక్రమించుకున్నారని, కావున సమగ్ర దర్యాప్తు చేసి ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్వతీపురం మండలం గంగాపురం గ్రామానికి చెందిన పి.ఆదినారాయణ ఫిర్యాదు చేశారు.కొమరాడ మండలం ఆర్తం రెవెన్యూ పరిధిలోని 0.3 ఎకరాల కొండ పోరంబోకు భూమిని సాగు చేసుకుంటున్నామని, ఆ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాన్ని మంజూరు చేయాలని కోరుతూ కె.కృష్ణందొర వినతి పత్రాన్ని అందించారు. పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన కొత్త రేషన్ కార్డ్ మంజూరు చేయాలని కోరుతూ పి.సుధ దరఖాస్తును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



# నాభూమి నాకు ఇప్పించి న్యాయం చేయండి..



## పాలకొండ సబ్ కలెక్టర్ కు మొరపెట్టుకున్న బాసంగి మహిళ

### గ్రామ రెవిన్యూ అధికారిపై చర్యలకు సిఫార్స్

**సీతంపేట, మే 19, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యంజిల్లా పాలకొండ రెవిన్యూ డివిజన్,జియ్యమ్మవలస మండలరెవిన్యూ అధికారుల నిర్వాహకంతో తనకు అన్యాయం జరిగిందని, తనతండ్రిభూమి తనకు ఇప్పించాలని ఒకమహిళ పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డికి ఏప్రిల్ 28న, సోమవారంనాడు గ్రీవెన్స్ లో కలిసి విన్నవించుకుంది. దీనిపై సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయి నివేదికను తనకుఇవ్వాలని, కోర్టులో కేసు ఉన్నసమయంలో 1బి చేసిన గ్రామ రెవిన్యూ అధికారిపై చర్యలు తీసుకోవడానికి వివరాలు పంపించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ వివరాలు పరిశీలిస్తే జియ్యమ్మవలస మండలంలోని బాసంగి గ్రామానికి చెందిన ముచ్చల గుంపస్వామి నాయుడు 2008లో మృతి చెందారు. మృతి చెందిన తర్వాత రెవెన్యూ అధికారులు ఆయన కుమార్తె పోలిరెడ్డి రవణమ్మ,ఆయనకు మూడో భార్యగా వచ్చిన ముచ్చల పార్వతమ్మల పేరుమీద ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రంను జారీచేశారు. దీంతో ముచ్చల గుంపస్వామి నాయుడు పేరుమీద ఉన్న ఖాతా నెంబర్ 176లో పలు సర్వే నంబర్లు చెందిన 3ఎకరాల 46సెంట్లు భూమిని మొదట కూతురైన తనకు కాకుండా మూడో భార్య ముచ్చల పార్వతమ్మ పేరిట పాస్ పుస్తకాలు, 1బి చేశారని కుమార్తె పోలిరెడ్డి రవణమ్మ ఫిర్యాదుచేశారు. దీంతోపాటు ఈభూమిలో కొంతకాలం తర్వాత ముచ్చల పార్వతమ్మ మరిది కొడుకు ముచ్చల జగన్నాథంనాయుడు పేరిట 1ఎకరా 66 సెంట్ల భూమిని కూడా గిఫ్ట్ డీడ్ చేశారని తెలిపారు.ముచ్చల గుంపస్వామి నాయుడుకి సంబంధంలేని వ్యక్తికి గిఫ్ట్ డీడ్ చేయడంతో పోలిరెడ్డి రవణమ్మ తాను కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కోర్టులో విచారణకూడా పూర్తయినది. త్వరలో తీర్పురానున్న నేపథ్యంలో గిఫ్ట్ డీడ్ 1ఎకరా 66సెంట్లుకు సంబంధించి ఇటీవల కొత్తగా బాసంగి గ్రామ రెవెన్యూ అధికారిగా విచ్చేసిన విఆర్ఓ గిఫ్ట్ డీడ్ భూమికి సంబంధించి డిజిటల్ 1బి ను ఫిబ్రవరి 2025లో చేశారు. కోర్టులో కేసు ఉన్న సమయంలోనే గిఫ్ట్ డిడ్ భూమికి సంబంధించి డిజిటల్ 1బి చేయడంపై సదరు విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలని కూడా రవణమ్మ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు . సోమవారం నాడు గ్రీవెన్స్ లో క్షుణ్ణంగా అన్ని అంశాలు విన్న సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఈభూములకు సంబంధించి అమ్మకాలు జరగకుండా హెూల్డ్ లో పెట్టడానికి చర్యలు తీసుకుంటామని, కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత కోర్టు నిబంధనల మేరకు భూమిని పంపిణీ చేస్తామని తెలిపారు. కోర్టులో కేసు ఉన్న సమయంలో 1బి చేసిన రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి పూర్తిస్థాయి విచారణ చేయాలని కూడా ఆదేశించారు.దీనిపై పూర్తిస్థాయి నివేదికను సత్వరమే తనకు అందజేయాలని ఇవ్వాలని తహాశీల్దార్ ను ఆదేశించారు.

## ఘనంగా శ్రీసుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ట



**గరుగుబిల్లి,మే 19, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి గ్రామం లోని పవిత్ర నాగావళి నది తీరంలో ఉన్న శ్రీకాశీ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమ వారం శ్రీసుబ్రహ్మణ్యస్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.ముంబైకి చెందిన మొదలి వెంకటసత్యకామేశ్వరరావు,అనురాధ దంపతులు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి విగ్రహము ను అందజేశారు.ఈమేరకు రుత్విక్ కులు కర్రీ శేఖర్ శర్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమును నిర్వ హించడం జరిగిందని ఆలయ ధర్మ కర్తలు తిమిటి శ్రీకాంత్ చతుర్వేది తెలియజేశారు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు రాచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ సంతాన సమస్యలు, భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఉన్నవారు, కుజ దోష, రాహు కేతు, సర్ప దోష సమస్యలు ఉన్నవారు నాగ బంధ రూపంలో ఉన్న శ్రీసుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకోవడం వల్ల సమస్యలు తొలగుతాయని తెలిపారు.శ్రీసుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదములను అందజేయడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కిమిడి శ్రీరామూర్తి,తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర అవినీతికి అంతులేదు

### మాజీ ఎమ్మెల్యే జోగారావు ఫైర్



**పార్వతీపురం , మే 19 , మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర తీరు పై మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు మండి పడ్డారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ రికార్డ్ లు టెంపర్ చేయమని ఎంమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఎంఆర్ఓ ను గత మూడు నెలలుగా వేధిస్తున్నారన్నారు. టిడిపి ఎమ్మెల్యే వేధింపులు తట్టుకోలేక ఎంఆర్ఓ జయలక్ష్మి మూడు నెలల క్రితం సెలవు పెట్టారన్నారు. బడిదేవ కొండ మైనింగ్ విషయం లో అక్కడి వారు గ్రామదేవత వుంది అని అభ్యంతరాలు చెప్పినా మైనింగ్ కి సిఫార్సు చేశారని, రేషన్ డీలర్, అంగన్వాడీ ఉద్యోగాలు అమ్ముకున్నారని టిడిపి ఎమ్మెల్యే పై పత్రికల్లో వార్తలు వచ్చాయన్నారు. సెటిల్మెంట్ లు, దందాలు, ఆక్రమణలు ఎక్కువ అయ్యాయనీ డబ్బులు తీసుకొని మునిసిపల్ ఉద్యోగులను బదిలీ పై నియమించారని ఆరోపించారు. ముగ్గురు మహిళలు టిడిపి ఎమ్మెల్యే విజయచంద్ర పై పోలీస్ కేసు లు వేసిన మాట వాస్తవమా కాదా అని ధ్వజమెత్తారు. గోశాల నిర్మాణాల్లో కూడా కప్పం కట్టించుకున్నారని, ఉపాధి హామీ పనుల్లో కూడా లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు .లంచాలు తీసుకోపోతే ఇప్పుడు వాడుతున్న ఫార్చ్యూనర్ కార్, XUV700 కార్ , విజయనగరం లో ఉన్న అపార్ట్మెంట్ ఎలా వచ్చాయని ప్రశ్నించారు..అవినీతి డబ్బుతోనే ఆస్తులు సంపాదించారని ఆరోపించారు. ఈ సమావేశంలో పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు

## 24న ఎల్ కోట మండల సర్వ సభ్య సమావేశం

**లక్కవరపుకోట , మే 19 , మేజర్ న్యూస్ :** లక్కవరపుకోట మండల సర్వ సభ్య సమావేశం ఈ నెల 24 శనివారం ఉదయం 11 గంటలకు ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వాహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎస్ అప్పారావు తెలిపారు ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు సర్పంచ్ లు మండలము లోని అన్ని శాఖల అధికారులు పాల్గొని మండల అభివృద్ధి ఇతర సమస్యల పై చర్చిస్తారని తెలిపారు

## తిరంగా యాత్ర ర్యాలీ




**నెల్లిమర్ల, మే 19, మేజర్ న్యూస్:** ఆడబిడ్డల కుంకుమ చెరిపిన వాళ్లు భూమ్మీద ఉండకూడదనే కేంద్రం ఆపరేషన్ సిందూర్ను చేపట్టిందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. సైనికులకు సంఘీ బావంగా నెల్లిమర్లలో ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగా ర్రాజు, నెల్లిమర్ల నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ బార్నే శ్రీధర్, టిడిపి సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ తో కలిసి సోమవారం తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మిమ్స్ వైద్యకళాశాల నుంచి మొయిద జంక్షన్ వరకూ కొనసా గింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరాడుతున్న ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు మనల్నీ ఏం చేయలేవన్నారు. ఉగ్రవాదులు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని తుదముట్టించాలన్నదే మోదీ సంకల్పమని చెప్పారు. మోదీ సర్కార్ ఆపరేషన్ సిందూర్ను విజయవంతం చేసి ప్రపంచానికి భారత శక్తిని చూపించారని చెప్పారు. ఈ సందర్భంగా వీర జవాన్లకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహంతి చిన్నంనాయుడు, చైర్ పర్సన్ బంగారు సరోజిని, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్, కూటమి నాయకులు యడ్ల గోవిందరావు, అంబళ్ల అప్పలనాయుడు, రవ్వా నాని, అప్పికొండ రవికుమార్, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షులు కాళ్లకూరి వేణుగోపాల్ రావు, చందక గోవిందరావు, ఎంఇఓ యు సూర్యనారాయణ మూర్తి, తహాశీల్దార్ డివి రవిశంకర్ పాల్గొన్నారు.

### బొబ్బిలి నూతన మున్సిపల్ చైర్మన్‌గా

## శరత్ ఏకగ్రీవంగా ఎన్నిక





**బొబ్బిలి,మే 19: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపల్ నూతన చైర్మన్ గా రాంభర్కి శరత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం మున్సిపల్ నూతన చైర్మన్ ఎన్నిక మున్సిపల్ సమావేశం హాలులో నిర్వహించారు.గత మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ పై కూటమి ప్రభుత్వం అవిశ్వాసం పెట్టిన విషయం తెలిసిందే. అనంతరం జరిగిన నూతన చైర్మన్ ఎన్నిక కు టిడిపి అభ్యర్థిగా శరత్ ను 20 మంది కౌన్సిలర్ లు మద్దతు పలకడం తో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి మోహనరావు తెలిపారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా జాయింట్ కలెక్టర్ సేథు మాధవ్ పాల్గొన్నారు.అనంతరం నూతన చైర్మన్ గా ఎన్నికైన శరత్ కు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మోహనరావు ధృవీకరణ పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొన్నారు.

## ప్రపంచీకరణ కు,మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే సుందరయ్యకి మన మిచ్చిన ఘనమైన నివాళి



**బొబ్బిలి,మే 19: మేజర్ న్యూస్:** జీవితాంతం పేదప్రజల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి సుందరయ్య అని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి అన్నారు.బొబ్బిలి మండలం సియోనువలస గిరిజన గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య గారి 40 వి వర్ధంతిని సిఐటియు , యూటీఎఫ్, రైతుసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పీడిత ప్రజల కోసం,గిరిజనులు కోసం,భూమికోసం ప్రజాసంఘాల ను ఏర్పాటు చేసి చైతన్యాన్ని నింపిన మహనీయుడిని అన్నారు.ఆనాడు ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల ప్రాజెక్టులు ఏ విధంగా ఉండాలో ప్రభుత్వానికి తెలియచేసి అమలు చేయించారని అన్నారు.ధనిక కుటుంబంలో పుట్టిన ఆయన అన్నింటినీ వదిలిపెట్టి పీడిత ప్రజలకోసం పనిచేసారు.తెలంగాణ సాయుధపోరాటం లో కీలక భూమిక పోషించారు.దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత.ప్రముఖ పార్లమెంటేరియను.సైకిల్ మీదే శాసనసభకు, పార్లమెంట్ కి వెళ్లి సభల్లో తాను మాట్లాడే ప్రతి అంశాన్నీ ఆలోచించే విధంగా ఉండేదని అన్నారు.ఈనాటి రాజకీయ నాయకులు సుందరయ్య గారిని ఆదర్శంగా తీసుకుంటే రాజకీయ విలువలు పెరుగుతాయని అన్నారు. నాయకులు వై.స్వామినాయుడు,రైతు సంఘం నాయకులు గోపాలం, గిరిజన నాయకులు రాజు లు సుందరయ్య ను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం వర్ధంతి సందర్భంగా ఒక సామాజిక కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ చింతల లక్ష్మి ఆ గ్రామంలో గల మహిళలు అందరికీ చీరలు పంపిణీ చేశారు.మీరంతా చైతన్య వంతంగా ఉండాలని పిలుపునిచ్చారు.


## ప్రజల దర్శనార్థం ధనుస్సు ఏర్పాటు



**బొబ్బిలి,మే 19: మేజర్ న్యూస్:** సీతారామ సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని కోసం తయారుచేయించిన ధనస్సును ఫౌండేషన్ వ్యవస్థాపకులు చల్లా శ్రీనివాసశాస్త్రి బొబ్బిలి ప్రజలు దర్శనార్థం మన బొబ్బిలి వైశ్య భవనం వద్ద ఉన్న శ్రీ రామాలయంలో సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం పూజలు చేయించారు అనంతరం. సాయంత్రం 5గం.. నుండీ భక్తులకు దర్శనం కలుగ చేయనున్నారు.ఈ ధనుస్సు కిలో బంగారం, 13 కిలోల వెండితో ఈ ధనస్సు, విల్లు తయారు చేశారని, శ్రీరాముడు 14 ఏళ్ల వనవాసానికి ప్రతీకగా 14 కిలోల బరువుతో రూపొందించినట్టు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. దేశవ్యాప్తంగా పుణ్యక్షేత్రాల్లో పూజలు చేయించి అయోధ్యకు అందజేస్తామన్నారు. ధనస్సు, విల్లులకు ఆలయ మర్యాదలతో అర్చకులు పండితులు మరియు వైశ్య భవనం అద్యక్షులు స్వాగతం పలకనున్నారు. ఈ కార్యక్రమాన్ని మున్నూరు శ్రీనివాస శాస్త్రి ఆధ్వర్యంలో జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబినాయన, నూతన తెలుగు దేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ సుంకరి సాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు చెలగాటం..! ప్రజలకు “ఉగ్ర” సంకటం..!

**విజయనగరం బ్యూరో , మే18, మేజర్ న్యూస్ :** పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇడియట్ సినిమా అందరికీ గుర్తు ఉండే ఉంటుంది. అందులో ఒక ఇన్స్పెక్టర్కు ఆలీకి మధ్య జరిగే సన్నివేశాలు గుర్తు ఉండే ఉంటాయి. ప్రతిసారి ఆలీ ద్విచక్ర వాహనంపై వెనుక ఒక మూట పట్టుకుని వెళుతుండటం దానిని చెక్ పోస్ట్ దగ్గర సదర్ ఇన్స్పెక్టర్ ఆపడం జరుగుతూ ఉంటుంది. ఆ మూటలో ఇసుకుందని దానిని పక్క రాష్ట్రమైన బీదర్లో చల్లడానికి వెళుతున్నానని ఆలీ చెప్పడం ఇన్స్పెక్టర్ ఆ మూటని విప్పించి అందులో ఇసుకని పరిశీలించి పంపించడం జరుగుతూ ఉంటుంది. సినిమా చివరిలో ఆలీ అసలు విషయం బయట పెడతాడు. తాను ఎప్పుడు వచ్చిన 10 ఇసుక ఎక్కడికి అని అడగడం తప్ప తాను ఏ బండి మీద వచ్చానని దానికి సంబంధించి పత్రాలు ఉన్నాయా లేవా అని ఏనాడని అడిగారా అనేసి చక్కాపోతాడు. ఇదంతా ఎందుకంటారా ఇదిగో దానికే వస్తున్నాం. విజయనగరం పోలీసులు తీరు ఇలాగే ఉంది. జిల్లా కేంద్రమైన విజయనగరంలో అందులోను పోలీసు వ్యవస్థలో ఇంటి దొంగల్ని పోలీసులు పట్టుకోలేక పోయారు. విజయనగరంలో ఉగ్ర కళకళ తెలిసిందే. ఒక పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఏఎస్ఐ కొడుకే ఒక ఉగ్రవాదిగా మారాడు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో బాంబు పేలుళ్లకు పథ క రచన చేశాడు. ప్రశాంతతకు మారుపేరైన విజయనగరంలో ఉగ్ర కళకళ నిజంగానే ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. ఈ సంఘటనతో యావత్తు ప్రజానీకం విజయనగరంలోని ముస్లిం సమాజాని కేసిచూడక తప్పలేదు. పాకిస్తాన్ ఉగ్రవాదానికి విజయనగరంలో మూలాలు బయటపడ్డాయి. తీగలాగితే దొంగత కదిలింది. ఇక్కడి పట్టుబడిన వీరికి సౌదీ అరేబియా తో లింకులు బయటపడ్డాయి. ఐసీస్ తో సంబంధాలు వెలుగు చూశాయి. ఇది ఒక్కరితో ఆగేది కాదు. ఇంకా ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయన్నది ప్రత్యక్షంగా పరోక్షంగా ఎవరెవరు సహకరిస్తున్నారు అన్నది త్వరలోనే ఎన్ఐఏ దర్యాప్తులో వెలుగు చూడనుంది. కానీ విచిత్రం ఏమిటంటే జిల్లా పోలీసులకు ఇంతవరకు ఇదేమి తెలియకపోవడం.



### తనిఖీలు...ఫోటోలు...:

జిల్లా పోలీసు యంత్రాంగం రోజు ఏవో తనిఖీలు చేయడం మీడియాకు ఫోటోలు పంపించడం అది చేసాం ఇది చేసామంటే ఓదరగొట్టడం మాత్రం జరిగేది. జిల్లా ఎస్పీ ఫోటోతో పాటు ఆహా ఓహో అంటూ ఇది చేసేసాం అది చేసేసాం చూడండి మా గొప్ప అంటూ డబ్బాలు కొట్టుకోవడమే మిగిలింది. విజయనగరం తో పాటు జిల్లాలో అప్పుడప్పుడు ఏవో తనిఖీలు చేసేయడం ఆ తనిఖీలు చేస్తున్న ఫోటోలు ఎట్యడం ఇదిగో ఇది చేసేసాం అంటూ చెప్పేయడం మాత్రం మిగిలింది. ఇంత చేసిన ఇంట్లోనే ఉన్న దొంగని మాత్రము పసిగట్టలేకపోయారు. జిల్లా కేంద్రంలోని జరుగుతున్న భారీ ఉగ్ర కుట్రని తెలుసుకోలేకపోయారు. ఎక్కడ ఉన్న ఇంటిలిజెన్స్ వాళ్ళు పసిగట్టి నిఘా వేసి చివరికి ఉగ్ర మూలాలని పట్టుకున్నారు. దీన్నిబట్టి ఇప్పటిదాకా పోలీస్ యంత్రాంగం చేసిన హడావిడి ఏమిటో అర్థం అయిపోయింది. ఇది చూసిన తర్వాత ఇదిగో పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇడియట్ సినిమాలో ఆలీ సన్నివేశం గుర్తు రాకమానదు. బహుశా ఇంటెలిజెన్స్ పుణ్యమా అని ఉగ్ర మూలం బయటపడింది. అది అలాగే కొనసాగితే హైదరాబాద్ ఏ కాదు ఎక్కడెక్కడ ఏ పేలుళ్లు జరిగావో ఎంతమంది ప్రాణాలు పోయావు ఊహ కందని విషయం. అలా కొన్ని ప్రాణాలు పోయిన తర్వాత టచ్ అంటూ పోలీస్ యంత్రాంగం బీభత్సమైన హడావిడి చేయడం మామూలే కదా! అంటే విజయనగరం ప్రజల పక్కలో బాంబు ఉన్న పట్టించుకోలేని పరిస్థితిలో జిల్లా పోలీస్ యంత్రాంగం ఉంది. ఎవరో వచ్చి ఇది సంగతి అని చెప్పే వరకు జిల్లా పోలీసులు ఏవో సాధారణ తనిఖీలు సాధారణ వ్యవహారాలు చక్కబెట్టడమే జరిగింది. జిల్లా పోలీసులు తీరుపై ప్రజల్లో అసంతృప్తి ఆందోళన వ్యక్తం అవుతోంది. అనవసరమైన విషయాలపై ప్రాధాన్యత ఇచ్చి ఆర్భాటం చేసి ప్రచారానికి ఇచ్చిన ప్రాధాన్యత ప్రజల ప్రాణాలకు ఇవ్వకపోవడంపై జనం బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అసలు పరిశీలనని పక్కకు పెట్టి ఏవో చిన్న చిన్న అంశాలపై భారీ స్థాయిలో మీడియా సమావేశాలు ఫోటోలు రోజు ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ఇదేమి తీరు...! :

ఉగ్ర కళకళంతో పోలీసులు తీరుపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పోలీసులు తీరు మారాలని చిన్నచిన్న విషయాలకు భారీ స్థాయిలో ప్రచారాన్ని పక్కకు పెట్టి ప్రజల ప్రాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఇలాంటి సంఘటనలు విషయంలో పోలీసులు ముందుగానే స్పందించాలని ఆశిస్తున్నారు. ముందు అసలు ప్రచారం పక్కకు పెట్టి చేయాల్సిన పనిని చేస్తే ఏ సమస్యలు ఉండవని పనితరమే పోలీసులకు శ్రీరామరక్ష అని అదే ప్రజలకు ప్రాణాలకు రక్షణ అని సర్వత్ర అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదృష్టం బాగుంది ఏది జరగలేదని అదే జరిగితే విజయనగరంలో కూడా ఏదో సంఘటన జరగడం కొన్ని ప్రాణాలు పోవడం ఖాయమని ప్రజలు భయపడుతున్నారు. పనిలో పనిగా ఈ విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని విజయనగరం అంతా వీలైతే జిల్లా మొత్తం మీద జల్లెడ పట్టాలని అవసరమైతే అనుమానితులందరి ఇళ్ళను సోదా చేయాలని అప్పుడే ప్రజలకు సురక్షితమని కోరుతున్నారు. ప్రచార ఆర్భాటానికి ఇచ్చిన విలువ ప్రజల ప్రాణాలకి ఉండదా అని కూడా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు తమ తీరు మార్చుకుంటారా... వేచి చూద్దాం!

## నేడు ఎక్కవరపుకోటలో మినీ మహానాడు



**లక్కవరపుకోట, మే 19,మేజర్ న్యూస్:**లక్కవరపుకోట మండలం కేంద్రంలో మంగళ వారం ఉదయం మినీ మహానాడు కార్యక్రమం నిర్ణయం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తెలిపారు ఈ మహానాడు విశాఖ అరకు ప్రధాన రహదారిని అనుకుని వున్నా మాజీ సర్పంచ్ సంగం నాగమణి గోవింద లకి చెందిన శ్రీ బాలాజీ అపార్మెంట్ లో ఉదయం 10 గంటలకు నిర్భహిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ మినీ మహానాడును ఎస్ కోట నియోజకవర్గం లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలనీ ఆమె పిలుపునిచ్చారు ఈ సమావేశం లో ముఖ్య విషయాలపై చర్చ ఉంటుందన్నారు

## నేడు బత్తివలస ప్రభుత్వ భూములకు వేలం పాట



**పూసపాటిరేగ, మే 19, మేజర్ న్యూస్:** మండలంలోని పెదబత్తి వలస ప్రభుత్వ భూముల జీడి మామిడి తోటల ఫల సాయానికి తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తాసిల్దార్ తాడి గోవింద ఓ ప్రకటనలో తెలిపారు. పెదబత్తి వలసలో మొత్తం 28. 15 ఎకరాలక్కాను సర్వే నెంబరు 44 లో 18, 44 లో2,3,45 లో1,2,46 లో1,2 భూముల్లో ఉన్న జీడి మామిడి తోటల పంటల ఫల సాయానికి బహిరంగ వేలం పాటను తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నందున ఈ వేలం పాటలో ఆసక్తి ఉన్న వారు బహిరంగ వేలం పాటలో ఉదయం 11 గంటలకు హాజరై పాట పాడుకోవచ్చునని తాసిల్దార్ గోవింద స్పష్టం చేశారు.

## నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ శరత్‌కు పలువురు అభినందనలు



**బొబ్బిలి,మే 19: మేజర్ న్యూస్:** మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన రంభార్కి శరత్ ను పలువురు అభినందించారు.ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు(బేబినాయన), మాజీ మంత్రి, రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి ఛైర్మన్ ఆర్. వి. సుజయ్ కృష్ణ రంగారావు శరత్ ను అభినందించారు.అలాగే పార్టీ నాయకులు రౌతు రామమూర్తి నాయుడు, టిడిపి పట్టణ పార్టీ తరపున గెంబలి శ్రీనివాసరావు, పలువురు కౌన్సిలర్ లు, తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి మున్సిపల్ చైర్ పర్సన్గా రాంబార్కి శరత్పదవి బాధ్యతలు స్వీ కరించిన సందర్భంగా వారిని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జ్ గిరాడ అప్పల స్వామి,, మరియు జిల్లా చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి లంక రమేష్ పాల్గొన్నారు

# వేసవి సెలవుల్లో పిల్లలజోష్ - అప్రమత్తం గా లేకుంటే జీవితాలు ఖలాస్

## డా. ఎన్ వి ఎస్ సూర్యనారాయణ, సైకాలజిస్ట్ మరియు ఫామిలి కౌన్సెలర్ సూచనలు



**విజయనగరం , మే18, మేజర్ న్యూస్** : ఒక్క స్మాల్ మిస్టేక్ : నలుగురు పసికందుల జీవితాలను తుడిచిపెట్టేసిన సంఘటన మనకు మేల్కొలుపు కావాలి. చిన్నారులు మన సమాజ భవిష్యత్తు. వారి ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి మన బాధ్యత. కానీ ఇటీవలకాలంలో చిన్నపిల్లలు ఆటలతో ఆడుకుంటూ ప్రమాదాలలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు మనల్ని తీవ్రంగా కలిచివేస్తున్నాయి. ముఖ్యంగా పార్క్ చేసిన కారులో చిక్కుకుపోయి మరణించిన చిన్నారుల ఘటన మనలను ఉలిక్కి పడేలాగా చేసింది. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ఇతర సభ్యులు అనుసరించాల్సిన దృక్పథం, జాగ్రత్తలు, మరియు ప్రవర్తనా మార్పులుపై కొన్ని సూచనలను పాటిస్తే ఇలాంటి విషాద సంఘటనలను నివారించవచ్చు. సెలవు లంటే పిల్లలకు ఆటవిడుపు, వినోదం, సరదా, ఆహ్లాదం కానీ కొన్ని సార్లు అది విషాదం గా మారిపోతూ ఉంటుంది. అది యేలాగంటే : చెరువులలో మునిగిపోవడం ఎత్తయిన బిల్డింగ్స్ / ప్రదేశాలనుంచి నుంచి పడిపోవడం రోడ్డు లేదా వాహన ప్రమాదాలకి గురి అవ్వడం కారంటూ షాక్ కి గురవ్వడం వొకరిని వొకరు గాయ పర్చుకోవడం సెల్ ఫోన్ అడిక్షన్ కి గురి కావడం పోర్నోగ్రఫీకి అలవాటు పడడం ఆడ పిల్లల పై ఎవరైనా ఆగాయిత్యాలు చేయడం

అయితే మనమేం చేయాలి : చిన్నపిల్లల కదలికలపై తల్లిదండ్రులు వొక కన్ను వేసి ఉంచాలి వారి భద్రత కి పెద్ద పేట వేయాలి పిల్లలకు విపత్తులు సంభవించినప్పుడు ఏవిదంగా ఎదుర్కోనాలో అనే ట్రెనింగ్ చిన్నప్పటినుడే ఇవ్వాలి గేమ్స్ రూపంలో, కథల రూపంలో ఏది ప్రమాదం – ఏది కాదు? అనే విషయాలు చెప్పి ఏది ప్రమాదమో, ఏది ఆటకాదో తెలియజెసి వారి పరిధిలోనే ఆడుకొనే విధం గా చూసుకోవాలి పిల్లలు ఆడే ప్రాంతాన్ని ముందుగానే పరిశీలించాలి ఆటల సమయంలో కనీసం ఒక పెద్దవాడు పర్యవేక్షణ చేయాలి పిల్లల హావభావాలను గమనించండి వారి మానసిక పరినీటికి కావలసిన శిక్షణ ఇప్పించండి పిల్లలు కనిపించటం లేదు అని ఎంత తొందరగా గుర్తిస్తే అంతా త్వరగా వారిని రక్షించవచ్చు

మరి వేసవి సెలవుల లో ఎలా గడపాలి : వేసవిలో సమ్మర్ క్యాంప్ కార్యక్రమాలకు అటండ్ అవ్వడం ద్వారా సృజనాత్మకత పెరుగుతుంది, ఓర్పు, సహనం, కార్యసాధకత, సమస్యా పరిష్కార దృక్పథం, పర్యావరణం పై భాద్యత, శారీరక దృఢత్వం, బరువు నియంత్రణ, మెమొరీ పెరుగుదల, మెదడు చురుకుగా పనిచేయడం, భావోద్వేగాలపై నియంత్రణ, ఆరోగ్యం మెరుగు, మానసిక స్థైర్యం పెరుగుదల, భాషాప్రవీణత, సంభాషణ నైపుణ్యం, నాటకీయ ప్రతిభ, వివిధ సామాజిక విషయాలపై అవగాహన, విశ్లేషణ సామర్థ్యం, సంస్కృతి, సాంప్రదాయాల మీద గౌరవం, సత్ప్రవర్తన, మానసిక ఉల్లాసం, జీవన నైపుణ్యాలు మొదలైన అంశాలు వేసవి శిక్షణాతరగతుల ద్వారా మెరుగు పడతాయి. ఇందులో ముక్యంగా పిల్లలకు :

ఆర్ట్ & క్రాఫ్ట్ ట్రైనింగ్ : చిత్ర లేఖనం , రంగుల చిత్రాలు వేసే పద్ధతులు గిన్నెలు, వస్త్రాలపై పెయింటింగ్ పేపర్ క్రాఫ్ట్ రీసైకిల్ ఐటమ్స్‌తో క్రియేటివ్ వస్తువుల తయారీ నృత్యం సంప్రదాయం నృత్యాలు (కూచిపూడి, భరతనాట్యం) ఫోక్ డాన్స్ ఫ్రీ స్టైల్/వెస్టర్న్ డాన్స్ గానం శాస్త్రీయ సంగీతం ప్రాథమిక శిక్షణ భక్తి గీతాలు, జానపద గీతాలు సంగీత వాయిద్యాలు –హార్మోనియం, కీబోర్డ్, తబలా స్పోర్ట్స్ & యోగా వ్యాయామం, పరుగులు, క్రీడలు (కబడ్డీ, కోకో, చెల్లా బండి, శాటిల్) యోగా ఆసనాలు, ప్రాణాయామం సింపుల్ మెడిటేషన్ టెక్నిక్స్ చదువు మీద ఆధారిత యాక్టివిటీస్ స్టోరీ టెల్లింగ్ (కథ చెప్పడం, వినడం నాటికలు/డ్రామాల ప్రాక్టీస్ హ్యాండ్‌రైటింగ్ శిక్షణ మాథ్స్ గేమ్స్, పజిల్స్ సైన్స్ & టెక్నాలజీ సింపుల్ సైన్స్ ఎక్స్‌పెరిమెంట్స్ విండి ప్రాజెక్ట్స్ – రబ్బరు బండ్ మోటార్ కారు, బాలూన్ రాకెట్ లోబోటిక్స్ (ప్రాథమిక జ్ఞానం) పజిల్ సెషన్స్, మెమొరీ గేమ్స్ మ్యాజిక్ ట్రిక్స్ నేర్పే సెషన్స్ సాంస్కృతిక కార్యక్రమాలు పల్లె జానపద కళల పరిచయం కథల ద్వారా నైతిక విలువలు ఆటలు & ఎడ్యుటైన్మెంట్ టేబుల్ గేమ్స్ (చెస్, లుడో, పజిల్ బోర్డ్స్) మ్యూజికల్ ఛైర్, బలూన్ గేమ్స్ గానాల్లో, డాన్స్‌ల్లో పార్టిసిపేషన్ జీవన నైపుణ్యాలు స్వీయ పరిశుభ్రత (హ్యాండ్ వాష్, బ్రష్, నెయిల్ కట్) సమయ పాలన బేసిక్ కుకింగ్ (నిర్విక్షేపమైన, ఫైర్ లేకుండా వంటలు) టీమ్ వర్క్, లీడర్‌షిప్ గేమ్స్ సమ్మర్ క్యాంప్‌ల ప్రత్యేకత పిల్లల్లో ఒత్తిడి తగ్గుతుంది సృజనాత్మకతకు అవకాశమిస్తుంది వివిధ రంగాల్లో ఆసక్తి గుర్తించడానికి మార్గం నెగెటివ్ స్క్రీన్ టైమ్ తగ్గుతుంది స్నేహితులతో సామాజిక అనుబంధం పెరుగుతుంది

ల్లిదండ్రులకు సూచనలు: పిల్లల ఇంట్రెస్ట్స్ బట్టి క్యాంప్ ఎంచుకోండి వారిని బలవంతంగా ఓ రంగానికి నెట్టొద్దు రోజువారీ వారి యాక్టివిటీలు తెలుసుకోండి వారితో క్యాంప్ అనుభవాలను పంచుకోండి మన బాధ్యత, అప్రమత్తత, మరియు ప్రేమతో కూడిన సమూహిక దృక్పథమే పిల్లల భద్రతకు బలమైన కవచం. మనం పిల్లల్ని కాపాడాలి. ఇది ఒక్కో తల్లి, ఒక్కో తండ్రి మాత్రమే కాదు, సమాజం అంతా కలిసే చేయవలసిన కర్తవ్యం.

## అన్నాక్యాంటీన్ ట్రస్ట్ కు పిల్లా విజయ్ కుమార్ 10 వేల విరాళం



**విజయనగరం కార్పోరేషన్, మే 19,మేజర్ న్యూస్:** అన్నాక్యాంటీన్లకు విరివిగా విరాళాలు ఇచ్చి అన్నదాతలను ఆదుకునేందుకు ముందుకు రావాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పిల్లా విజయకుమార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 10,000 రూపాయలను అన్నాక్యాంటీన్ ట్రస్ట్ కు విరాళంగా అందజేశారు. ఈ చెక్కును పిల్లా విజయ్ కుమార్ తరపున చంటి కమిషనర్ పల్లి నల్లనయ్య కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ అన్నార్తులను ఆదుకోవడమే లక్ష్యంగా అన్నాక్యాంటీన్ల ద్వారా కేవలం ఐదు రూపాయలకే భోజనం,ఐదు రూపాయలకే అల్పాహారం సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. రుచికి శుచికి ప్రాధాన్యతనిస్తూ ఆహారాన్ని అందించడం అన్నా క్యాంటీన్ల విశిష్టతని గుర్తు చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్నాక్యాంటీన్ల నిర్వహణకై దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని చెప్పారు. ఈ నేపథ్యంలో పిల్లా విజయకుమార్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 10,000 రూపాయలను అందించడం అభినందనీయమని అన్నారు. అలాగే మరి కొంతమంది దాతలు తమ జన్మ దినోత్సవాలు, వివాహ వార్షికోత్సవాలు, ఇత్యాది శుభకార్యాలలో అన్నా క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చి తమ ఔదార్యాన్ని చాటుకోవాలని చెప్పారు. విరాళాలను నేరుగా గానీ, చెక్కు రూపంలో గానీ, డిడి రూపంలో గానీ, ఆన్లైన్ ద్వారా గాని అందివ్వచ్చునని చెప్పారు.అన్నాక్యాంటీన్ల ట్రస్ట్ బ్యాంక్ అకౌంట్ నెంబరు. ANNA CANTEENS, A/c No. 37818165097. IFSC Code.SBINO020541, SBI Branch,Chandramouli Nagar,Guntur.

## టీడీపీ మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.!



**మెరకముడిదాం మే 19 మేజర్ న్యూస్:** మెరకముడిదాం మండల టీడీపీ కమిటీ ఎన్నికలు సోమవారం ఏకగ్రీవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు,అభిమానులు హాజరు కాగా, వారి సమక్షంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు ఆధ్వర్యంలో మండల కమిటీ పేర్లు ను ప్రకటించారు. మండల టీడీపీ అధ్యక్షులు గా తాడ్డి. సన్యాసినాయుడు, ప్రధాన కార్యదర్శిగా కెంగువ ధనంజయ , ఉపాధ్యక్షులు పిన్నింటి సన్యాసి నాయుడు, ఆర్గనైజేషన్ సెక్రటీగా సంగరెడ్డి. సత్యారావు, చోడవరపు బంగారు నాయుడు, కృష్ణమూర్తి రాజు, కార్యదర్సులు గా రెడ్డి. పైడ న్న, జమ్ము.శంకర్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. వీరందరికీ ధ్రువీకరణ పత్రాలను రాష్ట్ర రామ్ మల్లిక్ నాయుడు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కోట్ల మోతిలాల్ నాయుడు, సీనియర్ నాయుకులు మండల రమణ మోహన రావు, తాడ్డి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.వీరితో పాటు మండల నలుమూలల 29 పంచాయితీ ల నుండి వందలాది మంది నాయకులు , కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ నూతన కమిటీ సారథ్యం లో మండల తెలుగు దేశం పార్టీ మరింత బలపడేందుకు అవకాశాలున్నట్లు మెండుగా ఉన్నాయని కమిటీ ఆశాభావం వ్యక్తం చేసింది.

## ఉత్సాహంగా సూపథ జ్ఞాన యజ్ఞం తరగతుల్లో పాల్గొంటున్నా విద్యార్థులు



**లక్కవరపుకోట, మే 19,మేజర్ న్యూస్:**లక్కవరపుకోట మండల కేంద్రంలో గల శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నటువంటి సూపథ జ్ఞాన యజ్ఞం తరగతుల్లో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొంటున్నారు ఈ తరగతులు ఉదయం ఉదయం 5:30 గంటల నుంచి 8:30 గంటల వరకు నిర్వహిస్తున్నారు సుపద ఆశ్రమ నిర్వాహకులు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఈ కార్యక్రమానికి మరికొందరు ఉపాధ్యాయులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ విద్యార్థులకు మంచి విషయాలను బోధిస్తూ విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల ఒక సముచిత భావాన్ని వారిలో నింపేందుకు అలాగే నైతిక విలువలను పెంచేందుకు తెలుగు భాషా జ్ఞానాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారు విద్యార్థుల్లో ధార్మిక భావాన్ని నింపేందుకు తెలుగు భాష పట్ల ఒక అవగాహనా జ్ఞానం అందించేందుకు వీరు చేస్తున్న కృషిని పలువురు ప్రశంసిస్తున్నారు జిల్లాలో అనేక మండలాలు అనేక ప్రాంతాలు ఉన్నప్పటికీ కూడా ఇటువంటి ధార్మిక తరగతులు ఒక్క సూపథ ఆశ్రమం మాత్రమే నిర్వహించడం గొప్ప విషయం యోగాసనాల పై పట్టు సాధించే లా శిక్షణ ఇతున్నారు ఈ తరగతులు ఈ నెల 25 వరకు కొనసాగుతాయి ఎల్ కోట లో ఈ ఆశ్రమం ఉండటం ఇక్కడి విద్యార్థులు అదృష్టం గా భావించాలి ఇటువంటి మంచి మార్గాన్ని చూపించే ఉచిత తరగతులు నిర్వహించడం పట్ల ఆశ్రమ నిర్వాహకుల్ని ప్రజలు ప్రశాంసిస్తున్నారు

## అన్నపూర్ణ అక్షయపాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



**నర్సీపట్నం, మే 19, మేజర్‌న్యూస్:** అన్నపూర్ణ అక్షయపాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించబడుతున్న అన్నదాన కార్యక్రమంలో సోమవారం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి సతీమణి చింతకాయల పద్మావతి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా పేదలకు భోజనం వడ్డించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా మరిడమ్మ ఆలయం వద్ద ప్రతి సోమవారం పేదలకు ఒక పూట ఆకలి తీర్చాలని ఆలోచనతో అన్నపూర్ణ అక్షయపాత్ర ట్రస్ట్ ద్వారా అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు. ఇది సాధారణ అన్నదానంలా కాకుండా. విందుభోజనంలా అందిస్తున్నట్లు స్పీకర్ అయ్యన్న సతీమణి పద్మావతి తెలిపారు. పేదల ఆకలిని తీర్చడమే కాక, మానవీయ విలువలను బలపరిచే విధంగా కొనసాగుతుందని, ప్రతి సోమవారం ఈ సేవ కార్యక్రమం జరుగుతుంది అని ఆమె అన్నారు.

## ఎస్ టి బి ఎల్ థియేటర్ వద్ద ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు




**అచ్యుతాపురం, మే 19, మేజర్‌న్యూస్:** మే 20 సందర్భంగా. అచ్చుతాపురం రాంబిల్లి మండల జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరూ ఎస్ టి బి ఎల్ అచ్యుతాపురం థియేటర్ దగ్గర. రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే అనాథ ఆశ్రమలకు అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుంది. అలాగే ఈ కార్యక్రమానికి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్సీ కాకుండా అందరు కూడా సపోర్ట్ చేసి రక్తదానం కార్యక్రమంలో పాల్గొని మరో నలుగురికి జీవం పోస్తారని మా ఎన్టీఆర్ ఫ్యాన్స్ అందరు కూడా ఆశిస్తున్నాము. అదేరోజు యమదొంగ రి రిలీజ్ ఎస్ టి బి ఎల్ క్లిప్‌బోర్డ్‌కి స్వాగతం, మీరు కాపీ చేసే వచనాలు అన్ని ఇక్కడ సేవ్ చేయబడతాయి. లో వేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం నూతనంగా. రెండు మండలాల అధ్యక్షులు అనుకోవడం జరిగింది. రెండు మండలాల అధ్యక్షులు పుర్రె రవిచంద్ర యాదవ్ (మోసాయిపేట)ఉపాధ్యక్షులు ఎరుపల్లి ముత్యాలు(పూడిమడక)జనరల్ సెక్రటరీ చెల్లూర్ ఆనంద్ (రాంబిల్లి లోవపాలెం),జాయింట్ సెక్రెటరీ ఆదాడ చిన్న(చామలపల్లి)క్యాషియర్ ఉదయ్ భాస్కర్( కొండకర్ల), కో క్యాషియర్ తులసి (ఎస్ ఈ జెడ్ కాలనీ), సోషల్ మీడియా ఇన్చార్జ్. మేరుగునూకరాజు(పూడిమడక)మేనేజ్మెంట్ పంచదారల పైడిరాజు( అచ్యుతాపురం) బోర్డ్ మెంబర్స్ ఆధ్వర్యంలో మే 20 ఘనంగా ఎన్టీఆర్ బర్త్డే వేడుకలు జరుపుతామని ఫ్యాన్స్ తెలిపారు.

## పారదర్శకంగా గ్రామాలలో లబ్ధిదారులు ఎంపిక

### - వ్యవసాయ అధికారిణి ఎల్. వై కాంతమ్మ



**దేవరాపల్లి, మే 19, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుకు పెట్టుబడి సహాయంను అందించడానికి లబ్దిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని మండల వ్యవసాయాధికారిణి ఎల్.వై కాంతమ్మ అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రైతులు అందరూ ఆయా గ్రామ రైతుసేవా కేంద్రంలో మీ పేర్లను వెరిఫికేషన్ చేయించుకోవాలని అన్నారు. రైతులు అందరూ బాధ్యతగా మీ ఆధార్, భూమి పాస్ బుక్ 1బి పట్టుకొని వెళ్లి మీ రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఇచ్చి వెరిఫికేషన్ చేయించుకోవాలని అన్నారు. వెబ్ ల్యాండ్ ఆధారంగా ఉన్న పేర్లు, ఖాతా నెంబరు, సర్వే నెంబర్ లు చెక్ చేసి భూమి పాస్ పుస్తకంలో ఆధార్ కార్డులో తప్పులు ఉంటే చెప్పడం జరుగుతుందన్నారు. తద్వారా సరిచేసుకొని మరలా వెరిఫికేషన్ చేసుకోవచ్చు అని తెలియజేశారు. వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత ఈ నెల ఆఖరికి ప్రతి రైతుకి ఈకేవైసి ప్రక్రియ మొదలు పెట్టి ఈకేవైసి ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి కాంతమ్మ తెలిపారు.

## మాడుగుల నియోజకవర్గము ఘాట్ రోడ్ లో మినీ మహానాడు



**వి మాడుగుల, మే 19, మేజర్‌న్యూస్:** ఈరోజు మాడుగుల నియోజవర్గం మాడుగుల మండలంలో ఘాట్ రోడ్ జంక్షన్ లో మినీ మహానాడు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు నియోజవర్గ పరిశీలికలు వాసిరెడ్డి ఏసుదాసు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ నాలుగు మండలాల నుండి మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలు చైర్మన్లు నీటి సంఘం అధ్యక్షులు గ్రామ శాఖ కార్యదర్శి అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జిలు నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఏడాదికి ఒకసారి పసుపు పండగ మినీ మహానాడు కార్యక్రమం జరుగుతుంది మనందరి అదృష్టమని ఆయన అన్నారు పలు తీర్మానాలు చేశారు ఈ కార్యక్రమంలో త్వరలోనే రెండు పథకాలు రిలీజ్ అవుతున్నాయి ఆగస్టు 15 కల్లా మహిళలకు ఉచిత బస్సులు అమలవుతుందని అన్నారు కార్యకర్తలు అందరూ కష్టపడి రానున్న స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉండండి అని ఎంపీటీసీ సర్పంచులు ఎలక్షన్ కి సిద్ధంగా ఉండాలని ప్రతి గ్రామంలో మన సర్పంచ్ మన ఎంపీటీసీ గెలవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు కష్టపడి ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుంది అని ప్రతి ఒక్క కార్యకర్తకి ఆయన భరోసా ఇచ్చారు.

## పుచ్చలపల్లి సుందరయ్య కు ఘన నివాళి: సిపిఎం




**అచ్యుతాపురం, మే 19, మేజర్‌న్యూస్:** కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా అచ్యుతాపురం జంక్షన్ లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అచ్యుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్. రాము మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత వీర తెలంగాణ సాయుధ పోరాటయోధుడు స్వతంత్ర భారత పార్లమెంట్లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా సిపిఎం అఖిలభారత ప్రధాన మొట్టమొదటి ప్రధాన కార్యదర్శిగా కష్టజీవుల కోసం నిరంతరం పోరాడి తన జీవితాన్నే ప్రజలకు అంకితం చేసిన కమ్యూనిస్టు గాంధీగా గుర్తింపు పొందారు. నేడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆయన ఆశయ సాధన కోసం ప్రజా సమస్యలపై ప్రజలు ను ఐక్యం చేసి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం శాఖ కార్యదర్శి కొండ్రపు .సోము నాయుడు, పూడిమడక నాయకులు చౌడపల్లి. అప్పారావు, హరిపాలెం శాఖ కార్యదర్శి బొడ్డేడ .రామ కుమార్ నాయుడు ,తట్టా. రాజు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



**దేవరాపల్లి, మే 19, మేజర్‌న్యూస్:** గొప్ప ఆదర్శమూర్తి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్యని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న అన్నారు. మండలంలోని కోడాపల్లి రామన్నపాలెం గ్రామాల్లో సోమవారం స్వతంత్ర సమరయోధుడు, కమ్యూనిస్టు నిర్మాణ దీక్షకుడు సుందరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఎం నాయకులు సిహెచ్ లక్ష్మణ్ అరుణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం పుచ్చలపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సుందరయ్య ఆశయ సాధన తో భవిష్యత్తులో పీడత ప్రజానీకం తరుపున నిలబడి పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తామార్ల శంకరరావు, చేదల ఎరకన్నదోర, మామిడి దేముడు, సిహెచ్. దేముడు, సోముల బిమ్మాలమ్మ, సిహెచ్. చినదేముడు, కాశి పైడితల్లి, పి. దేముడు, కె.పెంటయ్య పి. దేముడు తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడు విజయవంతం చేయాలి




**పాయకరావుపేట, మే 19, మేజర్‌న్యూస్:** ఈనెల 22వ తేదీన అడ్డురోడ్డులో జరిగే మినీ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు కోరారు. పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, బొంది కాశీ విశ్వనాథ్, యాళ్ల వరహాల బాబు, వంకా వెంకటరమణ, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, మల్లపురెడ్డి రమాకుమారి, కట్టా శ్రీను, గంపల చినరాజు, వేములపూడి అప్పారావు, చిరుకూరి పేర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల వైస్ ఎంపీపీ గా పొలిమేర విజయలక్ష్మి ఏక గ్రీవం

**వి మాడుగుల, మే 19, మేజర్‌న్యూస్:** మాడుగుల లో ఈరోజు ఎంపీడీవో ఆఫీస్ లో వైస్ ఎంపీపీ ఎన్నికల్లో మాడుగుల 1 సెగ్మెంట్ ఎంపీటీసీ గా పనిచేస్తున్న పొలిమేర విజయలక్ష్మి రాజకీయంలో అపారమైన అనుభవం రెండుసార్లు ఎంపీటీసీ గా విజయం సాధించిన నిరంతరం ప్రజల కోసమే పని చేసిన ప్రజా నాయకురాలు గా ఆమెకు సభ్యులందరూ వైస్ ఎంపీపీ గా ఎన్నుకున్నారు ఈరోజు మాడుగుల లో వైస్ ఎంపీపీ ఎన్నికల్లో ఆమెను ఎంపీటీసీలు సభ్యులు అందరూ ఏకే గ్రీవం గా వైస్ ఎంపీపీ గా ఎన్నుకున్నారు ఆమెను వైఎస్ ఆర్సిపి నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పలువురు ఆమెను అభినందించారు.



## టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు గొప్ప అవకాశం



**నర్సీపట్నం టౌన్ , మే 19, మేజర్‌న్యూస్:** మార్చి నెలలో పదవ తరగతి పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థినీ విద్యార్థులు అందరికీ సప్లమెంటరీ పరీక్షలు రాసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారి 1 సిహెచ్ తలుపులు తెలిపారు. గత ఏడాది వరకు ఎవరైతే సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించారో వారికి మాత్రమే సప్లమెంటరీ పరీక్షలు రాసే అవకాశం ఉండేదని, ఈ ఏడాది సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించినా, చెల్లించకపోయినా పరీక్షలు రాసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఫీజు ఇప్పటివరకు చెల్లించని విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలకు వెళ్లి హాల్ టికెట్లు తీసుకోవచ్చుని ఆయన తెలిపారు. నామమాత్రపు ఫీజు చెల్లించాలని, ఒకవేళ సమయానికి ఫీజు డబ్బులు లేకపోయినా పరీక్షలు రాసిన తర్వాత సంబంధిత పాఠశాలలో ఫీజు చెల్లించవచ్చని ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి కోరారు.

## రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలు ప్రారంభించిన శెట్టి చిరంజీవి



**అచ్యుతాపురం, మే 19, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దుప్పుతూరు గ్రామంలో వెలిసియున్న శ్రీశ్రీశ్రీ చిట్టి పైడితల్లమ్మ అమ్మవారి జాతర సందర్భంగా గ్రామస్తులు శెట్టి చిరంజీవి, ప్రగడ కొండలరావు ఆర్థిక సహాయంతో దుప్పుతూరు గ్రామంలో సోమవారం సాయంత్రం రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను శెట్టి చిరంజీవి ప్రగడ కొండలరావు చేతుల మీదుగా రిబ్బను కట్ చేసి కబడ్డీ పోటీలు ప్రారంభించారు రాష్ట్రం నుండి ఏడు జిల్లాలు పాల్గొన్నారు అనకాపల్లి, భీమిలి వైజాగ్ వారియర్స్ జట్లు పాల్గొన్నాయి. మొదటగా అనకాపల్లి వైజాగ్ వారియర్స్ తలబడ్డాయి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశం శెట్టి శంకర్రావు, మాజీ సర్పంచ్ ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, వైస్ సర్పంచ్ దేశం శెట్టి ఈశ్వరరావు, దేశం శెట్టి వెంకటరమణ, మాజీ పిఏసిఎస్ బ్యాంక్ చైర్మన్ శెట్టి నాగేశ్వరరావు, ప్రగడ తాతబాబు దేశం శెట్టి కాసు బాబు, బద్ది వెంకటరమణ గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఆగస్టు 11 నుంచి రాష్ట్రస్థాయి ఆంధ్ర, తెలంగాణ నాటిక పోటీలు



**మునగపాక, మే 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామీణ యువజన మందిరం ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆగస్టు 11 నుంచి 15వ తేదీ వరకు ఉభయ తెలుగు రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామీణ యువజన మందిరం అధ్యక్షుడు ఆడారి శ్రీకాంత్ తెలిపారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆడారి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం రోజున, కళాకారులను, కళా అభిమానులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ రాష్ట్ర స్థాయి నాటక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని ఆడారి శ్రీకాంత్ అన్నారు, గౌరవ అధ్యక్షులు సూరిశెట్టి రాము, సీనియర్ నాటక రంగ నటుడు దాడి ముసలి నాయుడు, యువ రచయిత ఆడారి సోమశేఖర్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్ల జోగారావు, మల్ల రామ జోగి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## యువకుల్లో క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి

**- వైసీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి**



**పలాస ,మే 19, మేజర్ న్యూస్:** యువకుల్లో క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని పలాస వైసీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపి ఆకాంక్షించారు.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో గల 19 వ వార్డు సూది కొండ లో కొండమ్మ తల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూదికొండ పరిసర ప్రాంతం యువకులు కొండమ్మతల్లి ప్రీమియర్ లీగ్ (కెపిఎల్) తరుపున 5 క్రికెట్ జట్లుగా ఏర్పడి నేటి నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్న సందర్భంగా క్రికెట్ క్రీడోత్సవంలో భాగంగా మొదటి మ్యాచ్ ను ఆడుతున్న ఇరుజట్లు మధ్య టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. టోర్నమెంట్ ను స్నేహపూర్వక వాతావరణం లో యువకులు అందరూ కలిసి మెలిసి ఎటువంటి గొడవలు పడకుండా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. గ్రామానికి మంచి పేరు వచ్చే విధంగా మెలగాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సూదికొండ యువకులు మరియు క్రికెట్ క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి

**: మున్సిపల్ కమిషనర్ రామారావు**




**పలాస, మే 19, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను పురపాలక సంఘ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో త్రాగునీటి కొరకు,జనన మరణ సర్టిఫికెట్లు కొరకు, వితంతు పెన్షన్లు మరియు ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు పలు సమస్యలపై మొత్తం 10 దరఖాస్తులు రాగా అందులో జనన మరణ సర్టిఫికెట్ల కొరకు 6,వితంతు పెన్షన్ కొరకు -1, త్రాగునీటి సరఫరా కొరకు-2,ఆస్తి పన్ను పేరు మార్పు కొరకు - 1 దరఖాస్తులు అందినట్లు మున్సిపల్ కమిషనర్ రామారావు తెలియజేసారు.ఈ పురపాలక సంఘంలో మంచినీటి సమస్య ఎక్కడైనా ఉన్నట్లయితే తనను నేరుగా సంప్రదించవచ్చునని కమిషనర్ రామారావు స్పష్టం చేశారు.

## పల్లిపేట జంక్షన్ వద్ద మురుగు కాలువను పరిశీలించిన ఈవో..

**నరసన్నపేట, మే 19, మేజర్‌న్యూస్:** స్థానిక పల్లిపేట జంక్షన్ వద్ద ప్రమాద భరితంగా ఉన్న మురుగుకాలువను మేజర్ పంచాయతీ ఈఓ పి



ద్రాక్షాయిని సోమవారం పరిశీలించారు. వాహన ప్రమాదాలు జరగకుండా కాలువకు ఇరువైపులా పెద్ద పెద్ద రాళ్లను పెట్టించారు. గ్రామపంచాయతీ

## ఉపాధ్యక్షులుగా కళ్యాణి ఎన్నిక ఏకగ్రీవం



**సారవకోట, మే 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండల ప్రజా పరిషత్ రెండవ ఉపాధ్యక్షులుగా జెమినివలస కళ్యాణి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ భవనములో సోమవారం ఎన్నికల అధికారి మంద లోకనాథం ఈ ఎన్నికను నిర్వహించారు. కిట్టాలపాడు విజయకుమారి జెమిని వలస కళ్యాణి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించారు. గుమ్మపాడు ఎంపీటీసీ సభ్యులు పంగ అప్పారావు బలపరిచారు. పోటీలో ఎవరు లేనందున జెమినివలస కళ్యాణికి హాజరైన ఎంపీటీసీలు చేతులు ఎత్తి ఎన్నుకున్నారు. సారవ కోట ఎంపీటీసీ గుణుపూర్ రామారావు మాత్రం చేతులు ఎత్తలేదు. పెద్దలంబ ఎంపీటీసీ సభ్యులు ఎడ్ల ఆశిరయ్య మృతి చెందడంతో ఈయన స్థానంలో ఎన్నికలు అనివార్యమైనాయి. ఈ ఎన్నిక కోసం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల అధికారి లోకనాథం ఎన్నికలను నిర్వహించారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ ఎన్నికల కార్యక్రమానికి హాజరైనారు. ఎంపీపీగా పోలినాటి వెలమ కులానికి చెందిన చిన్నాల కూర్మినాయుడు ఉండగా ఒకటవ ఉపాధ్యక్షులుగా ఎస్సీ కులానికి చెందిన గుణుపూర్ రామారావు ఉపాధ్యక్షులుగా ఉన్నారు. అయితే ఎస్టి కులానికి చెందిన. వ్యక్తికి ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలని ఎమ్మెల్యే రమణమూర్తి మరియు ఎంపీపీ కూర్మినాయుడులు ఆలోచన చేసి మాలువ ఎంపీటీసీ సభ్యులైన కళ్యాణికి రెండవ ఉపాధ్యక్షులుగా సూచించారు. దీంతో సభ్యులు అంగీకరించి కళ్యాణికి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు, ఎంపీడీవో మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ 4 లేఅవుట్ రిజర్వ్ స్థలం ఆక్రమణ

**- జిల్లాస్థాయి గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఫిర్యాదు**



**నరసన్నపేట, మే 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని గాంధీనగర్ 4 వీధిలోని లేఅవుట్ రిజర్వ్ స్థలం కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకుంటున్నారని, సోమవారం జిల్లాస్థాయి గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన వీధివాసులు. గాంధీనగర్ నాలుగో వీధి ప్రాంతంలో 1986 నాటి లేఅవుట్ లో ఉమ్మడి అవసరాల కోసం సుమారు ఐదు సెంట్లు స్థలాన్ని కేటాయించారని ఆ స్థలాన్ని ప్రస్తుతం ఆక్రమించుకుంటున్నారని, పరిశీలించి తగు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో రెవెన్యూ అధికారుల పరిశీలన మేరకు ఉమ్మడి స్థలాన్ని గుర్తించారని, ఆ స్థలంలో కాలనీ ఉమ్మడి అవసరాలకు వినియోగించుకునేందుకు వీలుగా చుట్టూరా ప్రహరీ నిర్మాణానికి 2016 అక్టోబర్ నెలలో గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసిందని, ఆ తీర్మానం మేరకు పనులు చేపట్టవలసి ఉండగా ఇప్పటివరకు ఎటువంటి పనులు నిర్వహించకపోవడంతో, ఆ స్థలంలో ఆక్రమణలు పెరిగాయని, నేటికీ ఆక్రమణలు కొనసాగుతున్నాయని, కాలనీ ఉమ్మడి అవసరాలకు కేటాయించిన లేఅవుట్ రిజర్వ్ స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు చేపట్టాలని, పలుమార్లు గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల, సోమవారం జిల్లా స్థాయి గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు అందజేయడం జరిగిందని, గాంధీనగర్ నాలుగో వీధి కాలనీకి చెందిన మహిళలు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టవలసిందిగా, ఆక్రమించుకున్న ఆక్రమణలను తొలగించి ఉమ్మడి స్థలాన్ని కాలనీ అవసరాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు చేశారు.

## ప్రకృతి వ్యవసాయంతో రైతులకు మేలు




**మెలియాపుట్టి, మే 19, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ యు. నారాయణరావు అన్నారు . సోమవారం మెలియాపుట్టి మండలంలోని కరజాడ గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయం సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయము మరియు సేంద్రియ వ్యవసాయం యొక్క పద్ధతులు, మేలుకువలు, లాభాలు గురించి రైతులకు వివరించారు. ఖరీఫ్ సాగులో ప్రకృతి వ్యవసాయంలో చేయాల్సిన పంటల వివరాలు, ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ఎక్కువ విస్తీర్ణంలో విస్తరింపడానికి చేయవలసిన కార్యచరణ ప్రణాళికలతో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ చేయడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు నెయ్యిల పూర్ణచంద్రరావు, పాలిన దాసులకు ప్రకృతి వ్యవసాయం తరుపున సన్మానం చేశారు. అనంతరం ప్లే కార్డులతో ప్రకృతి వ్యవసాయంపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బమ్మిడి పున్నయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఎన్. రవికుమార్ ,ఉప సర్పంచ్ కొల్లి ప్రకాశరావు ,అగ్రికల్ అసిస్టెంట్ తరుణ్,ఐ సి ఆర్ పి లు ఊహ ,సంధ్యారాణి, హరిత, రజిని ,గ్రామ సచివాలయ సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణానికి పనికిరాని సిమెంట్..

### - ఆవేదన వ్యక్తం చేసిన లబ్ధిదారుడు.



**నరసన్నపేట, మే 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్మూ పంచాయతీ రావాడపేట వద్ద ప్రభుత్వం మంజూరు చేసిన పీఎం ఏవై గృహాన్ని నిర్మించేందుకు పనులు ప్రారంభించిన లబ్ధిదారుడు హేమంత్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు అందజేసిన 40 బస్తాల సిమెంట్ రాళ్లు రాళ్లుగా ఉండడం చూసి అవాక్కయ్యారు. తప్పనిసరిగా గృహ నిర్మాణ లబ్ధిదారుడు ప్రభుత్వం నుండి 40 బస్తాల సిమెంట్ కొనుగోలు చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సిమెంట్ వద్దన్నా వినకుండా 40 బస్తాల సిమెంట్ను సోమవారం అందజేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన సిమెంట్ ను తెరిచి చూడగా గృహ నిర్మాణానికి పనికిరాదని మేస్త్రిలు తేల్చి చెప్పారు. వెంటనే లబ్ధిదారులు హేమంత్ కుమార్ గృహ నిర్మాణ శాఖ అధికారులను, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ను సంప్రదించగా మేమేమీ చేయలేము అని చేతులెత్తేశారు. 40 బస్తాల సిమెంట్ పూర్తిగా పనికిరానిది అందజేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేసిన లబ్ధిదారుడు తనకు న్యాయం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**పలాస, మే 19,మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి తాళభద్ర రైల్వేగేట్ సమీపంలో సోమవారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కాశీబుగ్గ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు.దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని,మృతుని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## కూటమి పాలనలో అడుగడుగున మహిళల పైన దాడులు..



**పాతపట్నం, మే 19, మేజర్‌న్యూస్:** తిరువూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో జరిగిన సంఘటనలపై వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ పార్టీకి చెందిన 1వ వార్డు కౌన్సిలర్ నిర్మలపై పోలీసులు దురుసు మహిళల పట్ల గౌరవం లేకుండా పోయిందన్నారు. ఆమె స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతున్నా బలవంతంగా లాక్కెళ్లారని ఆరోపించారు. ఆ సమయంలో టీడీపీ నేతలు ఆమె మెడలోని వైయస్ఆర్ సీపీ జెండాను లాక్కొని చెట్లపైకి విసిరేశారు. పోలీసులు టీడీపీ కార్యకర్తల్లా వ్యవహరించారని, టీడీపీ నేతలకు మద్దతుగా వ్యవహరించారన్నారు. ఛైర్‌పర్సన్ పదవి కోసం చంద్రబాబు నాయుడు నుండి టీడీపీ ఎమ్మెల్యే వరకు అందరూ దిగజారిపోయారని అన్నారు. 20 మంది సభ్యులున్న కౌన్సిల్‌లో వైఎస్సార్‌సీపీ 17 స్థానాలు గెలుచుకుంది, టీడీపీ 3 స్థానాలు గెలుచుకుంది. ఉపఎన్నిక నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు నిర్ణయించుకున్నారు. అయినప్పటికి అధికారం చేతులలో ఉందనే అహంతో మహిళా కౌన్సిలర్ పై ప్రవర్తించిన తీరు మహిళా లోకమే సిగ్గుపడేలా చేశారన్నారు. తిరువూరులో వైసీపీ కౌన్సిలర్ నిర్మల గారిని పోలీసులు లాక్కెళ్లిన సంఘటన టీడీపీ నేతలతో కుమ్మక్కయ్యారని అర్థమవుతుంది. రాష్ట్రంలో అరాచకాలు పెరిగిపోయాయి. రాష్ట్రాన్ని తండ్రీకొడుకులు రావణకాష్టంగా మారుస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## స్టోన్ క్రషర్లు తనికీ చేసిన రెవిన్యూ పోలీస్ అధికార్లు



**కొత్తూరు, మే 19, మేజర్‌న్యూస్:** మండలంలో గల నాలుగు రోడ్ మరియు బిల్డింగ్ మెటీరియల్ క్వారీలను తహసీల్దార్ కె బాలకృష్ణ ,సబ్ ఇన్స్పెక్టర్ యం డీ అమీర్ అలీ, సిబ్బంది తనికీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. తనికీ లో మదనాపురం వీఆర్ఓ శ్రీను దిమిలి వి ఆర్ ఓ లోకేష్ , గ్రామ సర్వేయర్ హరీష్ పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరకు సంఘీభావంగా ర్యాలీ




**మెలియాపుట్టి, మే 19, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టిలో ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా పాత పట్టణం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ సలానా శరత్ కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావ తిరంగా ర్యాలీ సోమవారం నిర్వహించారు. బీజేపీ, టిడిపి,జనసేన నాయకులు, మాజీ సైనికులు, యువత ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోదీకు, భారత త్రివిధ దళాలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సైనికులకు దుస్సాలువులతో ఘనంగా సత్కారం చేశారు. భారత్ మాతాకీ జై అంటూ పలు నినాదాలు చేశారు. ఈ సంఘీభావ ర్యాలీలో బిజెపి నాయకులు సలాన రాఘవరావు, జనసేన నాయకులు దుక్క బాలరాజు, రేఖనా వాసు, మాలతి శ్రీధర్, నక్క వెంకటరావు కోటేశ్వరరావు, దిలీప్ , వంజంగి రమేష్, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో పుట్టిన వజ్ర పుష్పం డాక్టర్ రావాడ సాయి మోహిని మానస

- అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె అర్ రజినీ
- చదవడం, చూడడం ఎంత ముఖ్యమో రాయడం అంతే ముఖ్యం.
- భారతీయ రైల్వే శాఖ అధికారి కుందన రామారావు



**శ్రీకాకుళం, మే 19, మేజర్‌న్యూస్:** జ్ఞానానికి కులం మతం ప్రాంతం భాష ఉండదు నిరంతరం శ్రమే జ్ఞానం ఉపకులపతి కె అర్ రజినీ అన్నారు. యూపీపీఎస్సీలో రాణించాలంటే నిరంతర అధ్యయనం కీలకం రావాడ సాయి మోహిని మానస అన్నారు. శ్రీకాకుళం జిల్లా గర్వించ దగ్గ తొలి దళిత మహిళ డాక్టర్ రావాడ సాయి మోహిని మానస డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి. శ్రీకాకుళం అంబేద్కర్ విజ్ఞాన మందిరం లో యు పి పి ఎస్ లో 975 వ ర్యాంక్ సాధించిన రావాడ సాయి మోహిని మానస అభినందన సభ దళిత, ఉద్యోగ, ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి కె అర్ రజినీ మాట్లాడుతూ జ్ఞానమే అన్నిటికి ప్రధానం, జ్ఞానానికీ లింగ బేధం, కులం, మతం, భాష , ప్రాంతం ఉండదని, మీకూ ఉండే జ్ఞానం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు వలన సాధించిన ఘనత అట్టడుగు సమాజంలో ఉన్న ప్రజలకు ఉపయోగపడినప్పుడే మీరు సాధించిన ఘనత సార్థకం అవుతుందని , శ్రీకాకుళం మట్టిలో పుట్టిన వజ్ర పుష్పం రావాడ సాయి మోహిని మానస అని వారు కొనియాడారు, సన్మాన గ్రహీత రావాడ సాయి మోహిని మానస మాట్లాడుతూ శ్రమ పట్టుదల నిరంతర అధ్యయనం ,తల్లిదండ్రులు ప్రోత్సాహమే నా కృషి కి ప్రధాన కారణమని నన్ను యూపీపీఎస్సీ లో975 ర్యాంక్ లో అత్యున్నత స్థాయిలో నిలబెట్టాయని ఆమె అన్నారు, భారతీయ రైల్వే శాఖ అధికారి కుందన రామారావు మాట్లాడుతూ దళిత,బహుజన విద్యార్థులు సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్, వాట్సాప్ , ఫేస్బుక్ కి బానిసై చదువుని చాలా తేలిగ్గా తీసుకుంటారు, చదువుకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు అని తల్లిదండ్రులు పూర్తి స్థాయి లో పిల్లలు పై ప్రత్యేక మైన దృష్టి పెట్టాలని అయిన హితవు పలికారు,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ కలలుగన్న విజయాన్ని సాధించావు, అంబేద్కర్ కలలకు సాకారం చేసే విధంగా ఉండాలని కోరారు, దళిత సమాజానికి మీ సేవలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు, బహుజన టీచర్స్ అసోసియేషన్ పడాల ప్రతాప్, ఎస్సీ /ఎస్టీ టీచర్ అసోసియేషన్ నాయకులు బోనెల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు రాకోటి రాంబాబు, కల్లేపల్లి రామ్ గోపాల్ సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపీ, రెల్లికుల సంక్షేమ సంఘం అర్జీ కోటి అర్జీ ఈశ్వరరావు, పాపారావు,పైడి కుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సుధాకర్, మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి జిల్లా నాయకులు లోపింటి నారాయణరావు, బోసు మన్మదహారావు, కానుకుర్తి గోవింద్,జనచైతన్య మండలి రాష్ట్ర కన్వీనర్ కొమ్మల దమయంతి, జిల్లా కోఆపరేటివ్ అధికార కూరమన దామోదర్, దళిత మహిళ విభాగం జిల్లా కన్వీనర్ చీర రాజేశ్వరి, రాజ్యాంగ పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా నాయకులు పెడడా కృష్ణారావు,జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ నాయకులు, వదనగిరి, కళావతమ్మ, వెంకటరావు నవీన్, రామారావు,మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరక్టర్ బోనేల అప్పారావు, సమత సైనిక్ దళ్ వన్నెలి లక్ష్మీనారాయణ, మెరక మహేంద్ర, ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ నాయకులు వడమ శరత్, అంపోలు కైలాస్, బొడ్డేపల్లి భూపతిరావు, ఏ ఎస్ డబ్ల్యు ఓ రాముడు, చింతాడ కృష్ణ, బైరి పాపారావు, యడ్ల నారాయణ, విఆర్ఏ నాయకులు యజ్జల రామారావు, పైలా ప్రసాద్,శ్రీరాములు, తొంప్ల రవణ, పంద్రంకి సర్పంచ్ సాకేటి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుక్కూరు ఉమామహేశ్వరరావు, టింగ రాజు ఎంఈవో 2, యస్ రవి,టి రఘు, అగ్రికల్చరల్ ఆఫీసర్ వరలక్ష్మీ, హరిప్రసాద్, ఎయిమ్ నాయకులు సత్యనారాయణ,ఏపీజీ ఎల్ఐసి ఆఫీసర్ రాజుకుమార్, రాకోటి చిన్నికృష్ణ, పాల్గునరావు అడ్వకేట్, ఎయిామ్ నాయకులు నేతల అప్పారావు, గురుకుల పాఠశాల రిటైర్డ్ సూపరిడెంట్ పెరుమాళ్ళ జోగారావు, కృష్ణారావు డీఈవో ఆఫీసు, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కోటి, శంకర్ , నిడిగంటల సూర్యారావు అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు,జిల్లా వ్యాప్తంగా రావాడ సాయి మోహిని మానస అభినందన సభకు హాజరై కార్యక్రమం విజయవంతం చేసినందుకు దళిత ఉద్యోగ ప్రజాసంఘాల ఐక్యవేదిక తరుపున ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు మిస్కా కృష్ణయ్య, దుర్గాసి గణేష్, బోనేల రమేష్ వ్యవహరించారు.

## శ్రీముఖలింగం లో భక్తుల రద్దీ...



జలుమూరు, మే 19, మేజర్‌న్యూస్: జలుమూరు మండలం శ్రీముఖలింగంలో సుప్రసిద్ధ శైవక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగములో వైశాఖ మాసం నాలుగు సోమవారం సందర్భముగా భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి స్వామివారిని దర్శించుటకు భక్తులు బారులు తీరారు.భక్తులు వేకువ జాము నుండి వంశధార నదీ తీరంలో స్నానములు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. భక్తులుకు స్వామివారి దర్శన భాగ్యం అందించేందుకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు ఈ వో ప్రభాకర్రావు తెలియజేశారు .

## ఘనం గా అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవం



మెళియాపుట్టి, మే 19, మేజర్‌న్యూస్: మెళియాపుట్టి మండలంలోని పెద్ద లక్ష్మీపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గునసరి గ్రామ దేవత అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమ వారం గ్రామంలో మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో మహిళలు పసుపు నీళ్లు ముర్రాటలు తలపై పెట్టుకుని గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా ఆల యానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి ముర్రాటలు సమర్పించారు. మూడు రోజులపాటు అమ్మవారి ఆలయములో వేద పండితులు యజ్ఞ హోమాలు, కుంకుమ పూజలు భక్తి శ్రద్ధలతో చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. చల్లగా చూడమ్మా తల్లి, గ్రామ ప్రజలను దీవించాలని తల్లిని కోరుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

## సత్ప్రవర్తనతో మెలిగి నేరవృత్తికి స్వస్తి పలకాలి



ఆమదాలవలస, మే 19, మేజర్‌న్యూస్: ఆమదాలవలస సర్కిల్ నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు సత్ప్రవర్తనతో మెలిగి, నేర ప్రవృత్తికి స్వస్తిపలకాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సత్యనారాయణ తెలిపారు జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశాలతో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ పొందూరు, ఆమదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లు, చెడు నడత గలవారు నేరాలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఘర్షలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొనడం చేయరాదని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా తో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలరాజు, హైమావతి, ప్రవళిక, సత్యనారాయణ పాల్గొన్నారు.

## పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించాలి

### - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి బిజెపి నాయకులు వినతి



పలాస, మే 19, మేజర్‌న్యూస్: పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని పలాస నియోజకవర్గం బిజెపి నాయకులు పాలవలస వైకుంఠరావు,కంచరాన భుజంగరావు కోరారు. ఈ మేరకు సోమవారం విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి నాయకులు పైడి వేణుగోపాల్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కలసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి లో ఆనస్తీషియా,ఈ ఎన్ టి, ఆప్తాల్ మరియు ఇద్దరు ఎంబిబిఎస్ డాక్టర్ లు, ఒక ఎన్.సి.డి మెడికల్ ఆఫీసర్ పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని వాటిని సత్వరమే భర్తీ చేయాలని కోరారు.అలాగే ఆసుపత్రిలో రోగులకు మంచాలు కొరతగా ఉన్నాయని వాటిని కూడా సరఫరా చేయాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న పనులు,ప్రహరీగోడ నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు.అలాగే కిడ్నీ హాస్పిటల్ కు సంబంధించి పూర్తి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమకూర్చాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ వీలైనంత తొందరగా అన్ని సమస్యలు పరిష్కరిస్తారని హామీ ఇవ్వటం జరిగిందని పాలవలస వైకుంఠరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు,బీజేపీ సీనియర్ నాయకులు కంచరాన బుజ్జి,పలాస కాశీబుగ్గ పట్టణ బీజేపీ అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వర రావు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సింగుపురపు వెంకట రమణ పాల్గొన్నారు.

## షాక్ కొడుతున్న కరెంటు బిల్లులు



సంతబొమ్మాళి, మే 19, మేజర్‌న్యూస్: కరెంటు వైర్లు ముట్టుకోవాల్సిన పనిలేదు కరెంట్ బిల్లు పట్టుకుంటే చాలు షాక్ కొడుతుందని విద్యుత్ వినియోగదారులు అంటున్నారు. ఏప్రిల్ నెలలో బిల్లులు చూసి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. గత నెల కంటే చార్జీలు రెట్టింపు కావడంతో మండిపడుతున్నారు. కరెంటు చార్జీలు పెంచబోమని ప్రభుత్వం చెపుతుంటే బిల్లులు మోత మోగించడం ఏంటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. ఈక్రమంలో సంతబొమ్మాళి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న టీ కొట్టు యజమాని జమునా కి సాధారణంగా రూ. వెయ్యి లోపు ఎప్పుడు వచ్చే కరెంటు బిల్లు ఏప్రిల్ నెలలో ఒక్కసారిగా రూ. 4502 బిల్లు ను చూస్తే షాక్ కొట్టినట్లు అనిపించింది. దీంతో అవాక్కైన జమున ఏం చేయాలో తెలియక విద్యుత్ శాఖ కార్యాలయానికి వెళ్లి అడిగే ప్రయత్నం చేయగా అధికారులు ఎవరూ స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వివరాలు తెలిపి బిల్లు సరి చేయాలని ఆమె కోరుతున్నారు.

## కోర్టుకు హాజరైన జిల్లా దేశం అధ్యక్షులు



కొత్తూరు, మే 19, మేజర్‌న్యూస్: కొత్తూరు జూనియర్ సివిల్ సబ్ జడ్జి కోర్టు కు సోమవారం శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ హాజరయ్యారు.గతవైసీపీ ప్రభుత్వం హయాంలో హిరమండలం జడ్పీటిసి ఉప ఎన్నికల్లో పెట్టిన కేసులకు వాయిదా కు ఆయన కోర్టు కు హాజరయ్యారు.ఆయన తో పాటు హిరమండలం దేశం నాయకులు ఉన్నారు.

## నౌపడలో వికసించిన “మే” పుష్పం




సంతబొమ్మాళి, మే 19, మేజర్‌న్యూస్: మండలంలో నౌపడలో సర్పంచ్ పిలక బృందాదేవి, మాజీ సర్పంచ్ పిలక రవి కుమార్ రెడ్డి ఇంటి ఆవరణలో చూపరులకు కనువిందు చేసే అరుదైన “మే” పుష్పం విరబూసి కనువిందు చేసింది. కేవలం మే నెలలో మాత్రమే వికసించే ‘మే’ పుష్పాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఫుట్‌బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ గా చూడటానికి ఎర్రటి బంతిలా ఆకుట్టుకునేలా ఉంటుంది. దీనినే స్థానికంగా భారత దేశంలో “మే” పుష్పంగా పిలుస్తుంటారు. ఎండలు విపరీతంగా ఉన్నపుడు అంటే ఏప్రిల్, మే నెలలో పూస్తుంది. కనుకనే దీనిని మే పుష్పంగా పిలుస్తారు. ఇది లిల్లీ జాతికి చెందిన దుంపరకం మొక్క ఒక్కసారి నేలలో పాతితే చనిపోవడమంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూనే ఉంటుంది. ఎంత వేడిగా ఉంటే అంతగా ఇది పూలతో వికసిస్తుంది. మొగ్గ పువ్వుగా విచ్చుకోవడానికి సుమారు 20రోజులు పడుతుంది. ఒకటిన్నర నుంచి రెండు అడుగుల ఎత్తు ఉండే ఈ మొక్క తక్కిన కాలమంతా పచ్చని వెడల్పులాంటి ఆకులతో అలరిస్తుంది. వీటి పూవులను ఫ్లవర్‌వాజ్‌గా పెట్టుకోవడానికి అందంగా ఉంటుంది. దీనికి ఉండే మరో ప్రత్యేకత ఈ దుంపలు ఎంత పాత అయితే పూవు అంత పరిమాణంం పెరుగుతుంది. మొదటి యేడాదికంటే రెండవ యేదాది పూవు పరిమాణం గణనీయంగా పెరుగుతుంది. ఇది ఇసుక నేలలో బాగా పెరిగి రోజులో నాలుగు గంటల పాటు ఉంటుంది. ఇటువంటి ప్రత్యేకమైన, అరుదైన పుష్పం తమ ఇంట్లో వికసించడం తో సర్పంచ్ పిలక బృందా దేవి, మాజీ సర్పంచ్ రవికుమార్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు

## రెవిన్యూ లీలలతో ఇక్కట్లు

### - వారసత్వ ఆస్తుల పై ఫిర్యాదు





సంతబొమ్మాళి, మే 19, మేజర్‌న్యూస్: అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ భూమిని ఒకరి పేరు మీద నుంచి ఇంకొకరు పేరు మీద మారుస్తూ రెవిన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో అసలు బాధితులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధికారులు డబ్బులు తీసుకొని ఈ తతంగమంతా నడిపిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. తహసిల్దార్ కార్యాలయం నుండి చిన్న స్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు ముడుపులు తీసుకొని అక్రమాలకు పాల్పడుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఇటీవలి ఓ సంఘటన.మండలంలో కాశీపురం గ్రామానికి చెందిన అట్టాడ భానుమతి సంబంధించి వారసత్వ ఆస్తులపై కుమార్తెనైనా నన్ను కనీసం సంప్రదించకుండా ఇతరుల పేరున ఎలా నమోదు చేశారని తహసిల్దార్ హేమసుందర్ కు సోమవారం దిక్కల. సుమతి ఫిర్యాదు చేశారు. తన తల్లి భానుమతి ఏడేళ్లుగా తన వద్దనే ఉన్నదని గత నెల 22వ తేదీన అనారోగ్యంతో మృతి చెందిందని అన్నారు. ఈమె పేరున కాశీపురం, బృందావనం, కోటపాడు గ్రామాల్లో సుమారు 13 ఎకరాల భూమి ఉన్నది. డెత్ సర్టిఫికెట్ ,లీగల్ హెయిర్, ఎఫ్ఎంసి సర్టిఫికెట్లు ఇవ్వకుండా నా తమ్ముళ్ళైన అట్టాడ జనార్ధన్ రావు, అట్టాడ చక్రవర్తి, అతని భార్య అట్టాడ సునీతల పేరున ఏ విధంగా భూమిని బదలాయించారని అన్నారు. వారి పేరున -బి లు వస్తున్నాయని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూమిని తనను కనీసం సంప్రదించకుండా, నా సంతకం లేకుండా ఏ విధంగా ఇతరుల పేరున నమోదు చేశారని ప్రశ్నించారు. దీనిపై విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని కోరారు.ఇక్కడ న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## హడ్డుబంగి నిధులు మంజూరు చేయండి.

**- జిల్లా కలెక్టర్ కు వైస్ యంపిపి లోతుగెడ్డ విజ్ఞప్తి**




**కొత్తూరు, మే 19, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం హడ్డుబంగి గెడ్డ చెక్ డాం మారామత్తులకు నిధులు మంజూరు చేయాలనీ జిల్లా కలెక్టర్ కు వైస్ యంపిపి లోతుగెడ్డ తులసి వర ప్రసాదరావు వినతిపత్రం అందజేశారు.మండల కేంద్రమైన కొత్తూరు, కర్లెమ్మ, సిర్సువాడ తదితర గ్రామాల్లో సుమారు 1200 ఎకరాల కు హడ్డుబంగి గెడ్డ సాగునీరు అందిస్తుందని అన్నారు.తిత్లీ తుపాన్ కు గెడ్డ చెక్ డాం పూర్తిగా పాడై పోయిందని , అప్పటి నుండి మరమ్మత్తులకు నోచుకోలేదని, సొంత ఖర్చులు తో తాత్కాలిక మరమ్మత్తులు చేస్తున్నామని కలెక్టర్ కు తులసీ వర ప్రసాద్ వివరించారు.అదే విధంగా ఈ ఏడాది కూడ రైతులందరూ తనను కలిశారని, గెడ్డ క్రింద సాగు భూమికి ఎటు వంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసేందుకు శాశ్వత పరిష్కారం చర్యలు తీసుకోవాలని రైతుల కోరుతున్నారని కలెక్టర్ కు తెలియ జేశారు. ఐతే ఈ ఏడాది రైతులకు ఇబ్బంది లేకుండా గెడ్డకు ఇసుక బస్తాలు వేయడం జరిగిందని అన్నారు. హడ్డుబంగి చెక్ డాం నిర్మాణం చేసేందుకు శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా కలెక్టర్ సానుకూలం స్పందిస్తూ త్వరలో నిధులు మంజూరు చేస్తానని అన్నారని లోతుగెడ్డ వెల్లడించారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు.




**పలాస, మే 19,మేజర్‌న్యూస్:** పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలను కాశీబుగ్గ సిపిఎం కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం నాయకులు ఎన్ గణపతి,తెప్పల అజయ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య పుట్టుకతో ధనవంతుడని,సమాజంలో జరుగుతున్న అసమానతలు తట్టుకోలేక పేదల కోసం తన ఆస్తిపాస్తులను దారాదత్తం చేశారని గుర్తు చేశారు.ఎంపిగా పని చేసిన సమయంలో సైకిల్ పై పార్లమెంటుకు వెళ్ళి పేదల కష్టాలు,నష్టాల పై గళం ఎత్తిన నాయకుడని ఆయనను కొనియాడారు. కార్యక్రమంలో ఉమా మహేశ్వర రావు,డిల్లీశ్వరి,తెప్పల సత్యవతి,కె సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరం

**టెక్కలి, మే 19, మేజర్‌న్యూస్:** పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక




వేధింపులు చట్టరీత్యా నేరమని టెక్కలి కోర్టు చైర్పర్సన్, సీనియర్ సివిల్ జడ్జ్ బి. నిర్మల పేర్కొన్నారు. అమరావతి, శ్రీకాకుళం జిల్లా న్యాయ సేవా అధికారుల ఆదేశాల మేరకు న్యాయవిజ్ఞాన సదస్సు సోమవారం నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంఘం ఆధ్వర్యంలో ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్కు పని ప్రదేశంలో లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్యానెల్ న్యాయవాదులు మెట్ట గోవింద్, మధుబాబు, ఎల్. బాలకృష్ణ, పారా లీగల్ వాలంటీర్స్ కొత్తూరు గోపాలకృష్ణ, మెట్ట సురేష్, కొత్తూరు ఇంద్రతనయ, రాజేష్ ,ఈశ్వరరావు, నారాయణరావు , శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.నా

## ఉగ్గినపాలెం గ్రామంలో గొర్రెలు కాపరి ధారుణ హత్య



**కశింకోట, మే 19, మేజర్‌న్యూస్:** మండలంలోని ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన ప్రకుర్తి అప్పలనాయుడు( 65) అనే వ్యక్తి ని ఇద్దరు వ్యక్తులు కర్రలతో దాడి చేసి, కింద పడేసి కాళ్లతో పొట్టపై తొక్కుతూ హత్యకు గురయ్యాడని కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు చెప్పారు. సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు అప్పలనాయుడు కుమారుడు కు అదే గ్రామానికి చెందిన ఓమ్మినూకరాజు, ఒమ్మి తమ్ముడు గొర్రెల పంపకాల సమయంలో ఓమ్మి నూకరాజు, అతని కుమారుడు ఓమ్మి శ్రీను మధ్య గొర్రెల పంపకాల విషయంలో చోటు చేసుకున్న చిన్న గొడవ తీవ్రంగా మారింది. అనంతరం పగబట్టి, అదే రోజు రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో, నిందితులు ఇద్దరూ కలసి, మృతుడి కక్కుర్తి అప్పలనాయుడుపై దాడి చేసి గాయపరిచారని చెప్పారు. తీవ్రంగా గాయపడిన కక్కుర్తి అప్పలనాయుడు ను వైద్యం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అప్పలనాయుడు మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు.మృతుడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ స్వామినాయుడు చెప్పారు. నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని చెప్పారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**పరవాడ, మే 19, మేజర్‌న్యూస్:** ఈ బోనంగి ఫార్మసిటీ పునరావాస కాలనీ కొండపై వేంచేసి ఉన్న భూ సమేత అభయ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో తృతీయ వార్షిక బ్రహ్మోత్స వాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐదవ రోజు తమ్మిరెడ్డి సతీష్ ఆర్థిక సహాయంతో లక్ష్మీదేవి గోదాదేవి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మరియు ద్వారపాలకుల విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు హరికృష్ణ ఆచార్యులు ఆధ్వర్యంలో ఆలయకమిటీ పరిరక్షణలో విగ్రహ ప్రతిష్ట హెూమములు ఘనంగా నిర్వహించారు .అనంతరం భక్తులకు కరగాని సూర్యనారాయణ దంపతులు ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం లో పెద్ద ఎత్తున భక్తుల పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బుగిడి రామ గోవిందరావు, లాలం అప్పలనాయుడు,మేడిశెట్టి బాలాజీ నాయుడు, గొర్లె శ్రీనివాస్,సత్యనారాయణ, ధనరాజు, లోవరాజు, శేఖర్, దీపిక దంపతులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తిచెందేలా పిర్యాదులకు పరిష్కారం చూపాలి

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, మే 19, మేజర్‌న్యూస్:** అర్జీదారులు సంతృప్తి చెందేలా వారి పిర్యాదులకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను అదేశించారు. సోమ



వారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు, ఎస్.డి.సి. సుబ్బలక్ష్మి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పిర్యాదుల సత్వర పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు సూచనలు, ఆదేశాలు జారీచేసారు. అనంతరం పెండింగ్ అర్జీలపై శాఖల వారీగా జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. పెండింగు అర్జీలనన్నింటిని వెంటనే పరిష్కరించాలని, వచ్చే వారానికి అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి అర్జీదారునితో మాట్లాడాలని, ప్రతి అర్జీకి ఎండార్సుమెంటు ఇచ్చి విషయాన్ని వారికి అర్ధమయ్యేవిధంగా తెలియజేయాలని తెలిపారు. పిర్యాదుల పరిష్కారంపై తీసుకున్న చర్యలు అర్జీదారులకు సంతృప్తికలిగించే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి



**టెక్కలి, మే 19, మేజర్‌న్యూస్:** అర్జీదారుల సమస్యలను వెంటనే పరిశీలించి త్వర త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆర్డీవో ఎం కృష్ణమూర్తి ఆదేశించారు. సోమవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి 15 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ శాఖ-08, ఎంపీడీవో -02, గృహ నిర్మాణ శాఖ-01, వైద్య శాఖ-02, భూ సమస్యలు-01 పోలీస్ శాఖ-01 అన్ని శాఖలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రజలు సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సన్నజీవాల కాపరులకు అవగాహన సదస్సు



**కోటబొమ్మాలి, మే 19, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సోమవారం కోటబొమ్మాలిలో తహసీల్దారు కార్యాలయం వద్ద మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫణీంద్ర కుమార్, తహసీల్దారు, మండల పశు వైద్యాధికారి లఖినేని కిరణ్ కుమార్ లు మండలంలోని సన్నజీవాల (గొర్రెలు/మేకలు)పెంపకం దారులతో తుఫానులు , పిడుగులు, ఉరుములు వంటి విపత్కర పరిస్థితిలు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలుపై అవగాహన సదస్సు కల్పించబడినది. దీనిలో భాగంగా వాతావరణ సూచనలను గమనించి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడుతున్నప్పుడు బయట పనులు, కార్యక్రమాలు వీలైనంతవరకు ఆపుకోవలెను. పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పశు కాపరులు, గొర్రెల కాపరులు సురక్షితమైన భవనాలలోకి వెళ్ళాలి. బహిరంగ ప్రదేశాలలో ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి, లేకుంటే రబ్బరు చెప్పులను ధరించి చెవులను మూసుకొని మోకాలి పై కూర్చోవాలి. ఇంట్లో ఉన్నట్లయితే కిటికీలు, తలుపులు మూసివేయండి. ఉరుముల శబ్దం ఆగిపోయిన తర్వాత కూడా 30 నిమిషాల వరకు ఇంట్లోనే ఉండి రక్షణ పొందండి. ల పిడుగు బాధితుడిని సత్వరమే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించవలెను అని తెలిపారు. అలాగే కొన్ని చేయకూడనవి అయినటువంటివి ఉరుములు , మెరుపులు సంభవించినప్పుడు చెట్ల క్రింద, చెట్ల సమీపంలో, టవర్లు ,చెరువుల దగ్గర ఉండరాదు. బహిరంగ ప్రదేశాలలో ఉన్న షెడ్లు, ఇంటిపైన, ఇతర చిన్న నిర్మాణాలలో ఉండరాదు. ఎలక్ట్రికల్ /ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర పరికరాలు, చార్జెడ్ ఫోన్లు /మొబైల్స్ వినియోగించరాదు. పిడుగుల సమయంలో స్నానం చేయడం, చేతులను కడగటం, నీటిలో ఉండటం లాంటివి చేయరాదు. మోటారు సైకిళ్ళు, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ట్రాన్స్ఫార్మర్ కు వేలాడుతున్న విద్యుత్ తీగలకూ మరియు ఇతర ఇనుప వస్తువులకు దూరంగా ఉండాలి. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య సిబ్బంది, గొర్రెల పెంపకం దారులు అయినటువంటి బొడ్డు రమణ , కొర్రాయి అప్పన్న, వంజరాపు ప్రసాద్ తదితర సన్న జీవాల పెంపకందారులు పాల్గొన్నారు

## సిపిఎం అగ్రనేతకు నివాళి



(పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులర్పిస్తున్న కామ్రేడ్లు)

**అరకులోయ, మే 19, మేజర్‌న్యూస్:** దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దివంగత పుచ్చలపల్లి సుందరయ్యకు మండల సిపిఎం కమిటీ సోమవారం ఘనంగా నివాళులర్పించింది. పిఎస్ గా పిలువబడే పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కామ్రేడ్లు కిల్లో. సురేంద్ర,పొద్దు. బాలదేవ్,వి. ఉమామహేశ్వరరావు, కిందంగి. రామారావు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో. సురేంద్ర మాట్లాడుతూ సిపిఎం ను అతిపెద్ద పార్టీగా తీర్చిదిద్దిన ఘనుడు పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. మహోన్నత వ్యక్తిత్వం కలిగిన ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వాహనదారులు సురక్షితంగా వాహనాలను నడపాలి

**: ఏఎస్ పి నవజ్యోతి మిశ్రా**



**చింతపల్లి, మే 19, మేజర్‌న్యూస్:** ఏజెన్సీ లో జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగు తున్నందున వాహనదారులు, వాహనాలను సురక్షితంగా నడపాలని చింతపల్లి ఏ ఎస్ పి నవ జ్యోతి మిశ్రా అన్నారు. చింతపల్లి మండలం లోని రౌ రింతాడ గ్రామ సమీపంలోని చింతపల్లి – నర్సీపట్నం ప్రధాన రహదారిలో ఆదివారం ద్విచక్ర వాహనాన్ని ఆర్టిసి బస్సు ఢీ కొట్టడంతో పెంటపాడు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ నల్లల చందర్రావు మృతి చెంది, అతని భార్య కృష్ణవేణి, చంద్రరావు సోదరుని కుమారుడు తీవ్ర గాయాల పాలైన దుర్ఘటన నేపథ్యంలో చింతపల్లి ఏ.ఎస్.పి నవజ్యోతి మిశ్రా సోమవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వాహన దారులు పలు జాగ్రత్తలు తీసుకొని, వాహనాలు సురక్షి తంగా నడపాలని, వాహనదారులు ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడప రాదని, త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని, విధిగా హెల్మెంట్ ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, పరిమితికి మించి ప్రయాణం చేయరాదని పత్రికా ముఖంగా పిలుపు నిచ్చారు. అదే విధం గా ఆర్ టీ సీ డ్రైవర్లు, లారీలు, టిప్పర్ల డ్రైవర్లు మన్యం రహ దారులలో వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ఇదే క్రమంలో జాతీయ రహదారి విస్తరణ పనుల జరుగుతున్న నేపథ్యం లో నిర్మాణ పనుల సూపర్ వైజర్ తిలక్ తో సమావేశమైన ఆయన జాతీయ రహదారి పనులకు సంబంధించి, అదేవిధంగా వంతెనలు, మలుపులు వద్ద పాటించవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్ పెక్టర్ వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు మీకోసం

**-ఎంపీడీవో ప్రేమ్ సాగర్**



**డుంబ్రిగుడ, మే 19, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని ఫిర్యాదులు అందించినట్లయితే సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజీబ్ ఆయాస శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు.



**చింతపల్లి, ,మే 19, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కమ్యూనిస్టు నిర్మాత దివంగత పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన జీవితమంతా ప్రజల కోసమే త్యాగం చేసారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో కార్మిక కర్షక దక్షిణ భారతదేశం లో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40 వ వర్ధంతి వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడారు. పేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం తన జీవిత మంతా త్యాగం చేశారని అన్నారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం భారత పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నేతగా సైకిల్ పై పార్ల మెంట్ కు వెళ్లారని నేటి తరానికి ఇది ఆదర్శమని అన్నారు. అలాగే గిరిజన ప్రాంతంలో చిన్న చిన్న పనులు చేసుకుం టూ మండల కేంద్రాలలో స్థిర పడిన ఆదివాసి గిరిజనులకు ఇళ్ల స్థలాలు లేనివారికి 3 సెంట్లు స్థలం. ఇప్పటికే స్థలాలు ఉండి ఇల్లు కట్టుకున్న వాళ్ళకి ఇంటి ఎల్పిసి పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు లో ఈ సమస్య కోసం పెద్ద పోరాటం చేయనున్నట్లు చిన్నయ్య పడాల్ ప్రకటిం చారు. పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు ఇప్పటికీ పోడు పట్టా ఇవ్వని వాళ్ళు ఎంతమంది ఉన్నారని వారందరినీ కదిలించి ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు. సమ్మెతో పోరాడి కార్మిక చట్టాలు రక్షించుకుంటామని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని అన్నారు. జీవో నెంబర్ 3 చట్టబద్ధత కల్పించేం తవరకు సిపిఎం పార్టీ పోరాడు తుందని అన్నారు. 1/70 సంరక్షణ గిరిజన ప్రాంతంలో టూరిజం పేరుతో జరుగుతున్న భూదోపిడి కి వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు చెప్పారు. ఏజెన్సీలో కార్పొరేట్ శక్తుల కన్ను పడిందని అధికార పార్టీ నాయకుల మాటల్లో నిజం ఉందని లేట రైట్, గ్రానైట్. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంపు స్టోరేజ్ వంటివి అడవి తల్లి కాలుష్యం జరగకుండా గిరిజనుల అందరిని కదిలించి కాపాడుకుంటామని, ఇదే పేదల కోసం పోరాడిన సుందరయ్య కు ఇచ్చే నిజమైన నివాళుల ని ఆయన అ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గూడెం కొత్త వీధి మండలం నాయకుడు. గడుతూరి సత్యనారాయణ. అప్పల నరస. సత్యవతి. భవాని రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఐ ధర్నా




**ఆరిలోవ, మే 19, మేజర్‌న్యూస్:** పేదలకు పట్టణాలలో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు, పట్టాలు ఇచ్చి 5 లక్షలు రూపాయలు ఉచితంగా మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో విశాఖ రూరల్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిళ్ల. పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్ కె. రెహమాన్ లు మాట్లాడుతూ సొంతిల్లు కల, ఈ కలను నిజం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని గతంలో జగన్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ చేసామని 15 లక్షల ఇళ్ల నిర్మాణం చేసి ఊర్లు తయారు చేసామని ప్రచారం ఊదరగొట్టారని, పల్లె ప్రాంతాల్లో ఒకటిన్నర సెంటు, పట్టణాల్లో సెంటు స్థలాలు కేటాయించి లబ్దిదారులకు అందజేస్తే ఒక సెంటు స్థలంలో పక్కా ఇల్లు నిర్మాణం సాధ్యం కాదని సీపీఐ అప్పటి నుంచి పోరాటాలు చేస్తున్నదని, పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల భూమిని కేటాయించి పూర్తిగా ప్రభుత్వ నిధులతోనే ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ఉద్యమించిందని తెలిపారు.

చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్ల స్థలం ఇచ్చి రూ. 4 లక్షల తో ఇళ్ల నిర్మాణాలు చేపడతానని హామీ ఇచ్చారని, పేదలకు సొంతంటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దశల్లో భారత కమ్యూనిస్టు పార్టీ లబ్ధిదారుల నుంచి అర్జీలు సమీకరించి ఇప్పటికే తహశీల్దార్ ఆఫీసుల్లో ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ డిప్యూటీ తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎం డి. బేగం, ఎ. దేముడమ్మ, కె. లక్ష్మణరావు, సీహెచ్. కాసుబాబు, కె సందీప్ తదితరులతో పాటు ఇల్లు కోసం వ్యక్తగత దరఖాస్తులు చేసుకున్న పేద ప్రజలు పాల్గొన్నారు.

## కరెంటు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**మునగపాక, మే 19, మేజర్‌న్యూస్:** మండలంలో గణపర్తి వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కరెంటు సమస్యను గూర్చి సూర్య గణపత్రికలో రైతుల కరెంటు కష్టాలు అన్న వార్త స్పందించి విద్యుత్ అధికారులు సోమవారం క్రొత్త ట్రాన్స్ఫుర్మర్ ను A P E P D C L సూపరడెంటింగ్ ఇంజనీర్ గొబ్బు ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, సురేష్ గారు, యస్. జగదీష్ , లైనఇన్స్పెక్టర్ రవి, మణికంఠ సబ్ స్టేషన్ స్టాఫ్ తేదీ 18 ఆదివారం రాత్రి సుమారు 11.30 సమయం లో పాత ట్రాన్స్ఫుర్మారును తొలగించి, కొత్త ట్రాన్స్ఫుర్మారును ఎర్పాటు చేయటం జరిగింది. రైతులు విద్యుత్ సమస్య తీరినందుకు, సూర్య పత్రికలో రైతు కరెంటు కష్టాలు వార్తకు స్పందించినందుకు, విద్యుత్ అధికారులకు, సూర్య పత్రిక కు అభినందనలు తెలియజేశారు చాలా సంతోషం ను వ్యక్తపర్చూచున్నారు,. మాజీ సర్పంచ్ కర్రి రామ నాగేశ్వరరావు,రైతులు మొల్లేటి సంతోష్ వెంకటప్పారావు, కాంద్రేగుల రమణ, కర్రి జగన్నాథం, బొడ్డేటి సూరిబాబు, కాంద్రేగల కొండలరావు, బీముని వెంకునాయుడు. తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలి

**: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, మే 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల స్థాయి అధికారులతో గ్రామ, వార్డు సచివాలయాల సర్వే, సంపదతయారీ కేంద్రాలు, డుమా, హౌసింగు, సూర్యఘర్, పంచాయతీ రాజ్ పనులు తదితర అంశాలపై వీడియా కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో ఆయా శాఖలకు నిర్దేశించిన లక్యాలు, పూర్తిచేసిన లక్ష్యాలు వివరాలు శాఖల వారీగా, మండలాల వారీగా జిల్లా కలెక్టరు సమీక్ష చేసారు. వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను కలెక్టరు ఆదేశించారు. క్లోరినేషను చేసిన నీటిని మాత్రమే సరఫరా చేయాలని, క్లోరినేషను సక్రమంగా చేయాలని తెలిపారు. బోర్లు మరమ్మత్తులను వెంటనే చేయుటకు అవసరమైన విడిబాగాలు సిద్దంగా ఉంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు లక్ష్యం మేరకు పూర్తిచేయాలని తెలిపారు. గ్రామవార్డు సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న వర్క్ ఫ్రం హెూమ్, మన మిత్ర సేవలు, చిన్నపిల్లలకు ఆధార్ నమోదు, ఇ కెవైసీ వంటి సర్వేలను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖకు సంబంధించి గ్రామాలలో ఆసెస్మెంటు ఆధార్ అనుసంధానం, పన్నులు వసూలు రెండురోజులలో పూర్తిచేయాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్యం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పంచాయతీలలో సంపద తయారీ కేంద్రాలను అన్నింటిని వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. ఉత్పత్తి చేసిన ఎరువులను విక్రయించిన వివరాలను సంబంధిత రిజిస్టరులలో నమోదుచేయాలని, సంపద తయారీ కేంద్రం పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటాలని, చుట్టూ ప్రహరీ లేదా ఫెన్సింగు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఉపాధిహామీ పధకానికి సంబంధించి జిల్లా కు నిర్దేశించిన లక్ష్యం మేరకు పనిదినాలు పూర్తిచేయుటకు రోజువారీ లక్ష్యాలు నిర్దేశించుకొని పనులు కేటాయించాలని తెలిపారు. కనీస వేతనం పొందేవిధంగా పనులు చేపట్టాలన్నారు. ఫారం ఫాండ్స్, పశువుల నీటితొట్టెలు వెంటనే పూర్తిచేయాలని, నీటి తొట్టెలను సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఉద్యానశాఖద్వారా మొక్కలు నాటుటకు భూమిని గుర్తించాలని తెలిపారు. పంచాయతీ రాజ్ కు సంబంధించి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులకు ఆమోదం కొరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టరు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సి.ఇ.ఒ. కె.రాజుకుమార్, జిల్లా పంచాయతీ అదికారి ఆర్. శిరీషారాణి, జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటరు జిల్లా కో ఆర్డినేటరు ఇ. నాగలక్ష్మి, పంచాయతీరాజ్ ఇఇ కె.వి.నాయుడు, గ్రామీణ నీటి సరఫరా జిల్లా ఇంజనీరింగు అధికారి ఎస్.ఎ.ఎస్. రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ పాలెం లో యువకుని హత్య

**- హత్యకు గురైన వ్యక్తిని మైలపల్లి బంగార్రాజుగా గుర్తింపు**

**- హంతకుల కోసం పోలీసులు గాలింపు**



**పరవాడ, మే 19, మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో ఇప్పుడుప్పుడే ప్రజల్లో మార్పు వస్తున్న ముత్యాలమ్మపాలెం గ్రామంలో ఆదివారం రాత్రి ఒక హత్య జరిగింది. ముత్యాలమ్మ పాలెం కు చెందిన మైలపల్లి బంగార్రాజు (33) అనే వ్యక్తిని అప్పు విషయంలో జరిగిన గొడవపై కవిరి కామరాజు ఏ కామేష్ మరియు ఇతనితో కూడిన ఆరుగురు కత్తులు, రాళ్లతో దాడి చేసి హత్య చేసినట్లు మృతుని భార్య, బంధువులు ఆరోపిస్తున్నారు.డబ్బు విషయంలో బంగారు రాజు, కామరాజు ను అడిగినందుకు ఆగ్రహించి దాడికి పాల్పడినట్టు అక్కడ వారు తెలిపారు.తీవ్ర గాయాలతో ఉన్న బంగార్రాజును కుటుంబ సభ్యులు గాజువాక ఆర్.కే. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మృతుని భార్య అతని బంధువులు బంగార్రాజును హత్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంటూ పరవాడ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనలు చేశారు.

# గ్రంథాలయంలో విద్యార్థులకు కథలు పోటీలు.



**డుంబ్రిగుడ, మే 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం గ్రంథాలయశాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథాలయం దేవాలయం తో సమానమని ఆమె చెప్పారు. విజ్ఞానం మరింత పెంపొందించుకోవాలంటే ప్రతి ఒక్క విద్యార్థులు గ్రంథాలయానికి ఆశ్రయించాలని ఆమె చెప్పారు. గ్రంథాలయంలో విద్యార్థులు ఆశ్రయించేందుకు తల్లితండ్రులు తప్పనిసరిగా ప్రోత్సహించాలని ఆమె చెప్పారు. పోటీల్లో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి లో కూటమి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ..



**చింతపల్లి, ,మే 19, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ లో ప్రతిభ కనబరిచిన త్రివిధ దళాలకు చెందిన ప్రతి ఒక్కరికి తిరంగా యాత్ర ద్వారా సంఘీ భావం తెలపడం సంతోషంగా ఉందని బిజెపి సీనియర్ నాయకుడు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురసా ఉమామహేశ్వర రావు అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదుల కు గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సంఘీభావంగా చింతపల్లి మండల కేంద్రంలో కూటమి పార్టీలకు చెందిన నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తిరంగా యాత్ర నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షు లు కురుసా ఉమా మహేశ్వర రావు, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చల మంగతల్లి లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్ర మూకల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు త్రివిధ దళాలకు చెందిన సైనికులు చూపిన చొరవ అభినందనీయం అన్నారు. దేశ రక్షణ లక్ష్యంగా సైనికులు చూపుతున్న ధైర్య సాహసాలకు దేశంలో ఉన్న భారతీయులంతా తిరంగా యాత్రలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటుగిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బొండ్ల చిరంజీవి, బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వర్ రావు, బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాగిన బాలకృష్ణ, నరేంద్ర ప్రసాద్, మర్రి శాంబశివరావు, జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు సోమలింగేశ్వర రావు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు వంటరి చిన్నారావు, మండల కార్య దర్శి మాతే లక్ష్మణ రావు, కిముడు రాంబాబు, ఉల్లి రమణ, కిముడు లక్ష్మణ రావు, జనసేన మండల అధ్యక్షులు వంతల బుజ్జి బాబు, ఉపాధ్యక్షులు కిముడు కృష్ణ మూర్తి, సీనియర్ నాయ కులు కొర్ర కృష్ణ, వంతల రాజన్, ఎస్ సురేష్ లతోపాటు అధిక సంఖ్యలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి



(సత్కరిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ కిషన్ సెల్ అధ్యక్షుడికి)

**అరకులోయ, మే 19, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కామన్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా ఆయన గిరిజన ప్రాంతంలో సోమవారం పర్యటించారు.అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో తొలిసారిగా పర్యటనకు విచ్చేసిన ఆయనకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పాచిపెంట. శాంతకుమారి సాదరంగా స్వాగతం పలికి పుష్పగుచ్చాలందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ అధ్యక్షుడు కామన్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలన్నారు. గ్రామస్థాయిలో పర్యటనలు జరిపి ప్రజలు నిత్యం ఎదుర్కొనే సమస్యలను గుర్తించాలని ఆయన కోరారు. గ్రామాల్లో,మండల కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో తరచూ సభలు,సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. అన్నదాతలకు భాసటగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో రైతాంగం కాయ కష్టం చేసి పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు ఆయన తెలిపారు.నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించే విషయమై,సామాన్యులకు నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచేందుకు తమ పార్టీ కృషి చేస్తుందన్నారు.దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ అధ్యక్షుడు కామన్ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఏజెన్సీ పార్టీ నాయకులతో ఆయన సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ పర్యటనలో అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. బుల్లిబాబు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసుల రిజర్వేషన్లపై మంత్రివర్గంలో తీర్మానం చేయాలి



**అరకులోయ, మే 19, మేజర్‌న్యూస్:** ఆదివాసులకు నూరు శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేయాలని ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ డిమాండ్ చేసింది.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ జిల్లా కో కన్వీనర్ పొద్దు.బాలదేవ్, మండల కో కన్వీనర్ చట్టు. మోహన్ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు 100శాతం ఉపాధ్యాయ పోస్టులు కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తప్పనిసరిగా తీర్మానం చేయాలన్నారు. మంత్రివర్గ సమావేశంలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ డిమాండ్ మేరకు తీర్మానం చేయకపోతే నిరుద్యోగ సమస్య పెచ్చుమీరి పోవడమే కాక గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు చెప్పారు.మెగా డీఎస్సీలో ఆదివాసీ ప్రాంతంలో నోటిఫై చేసిన 4680 ఉపాధ్యాయ పోస్టుల్లో ఏజెన్సీ డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టులు మినహాయించి ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని బాలదేవ్, మోహన్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కోసం తలపెట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్టు వారు చెప్పారు.రైల్ రోకో విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించి ఆదివాసీ నేతలతో సమస్యలపై చర్చలు జరిపేందుకు ముందుకు రావడంతో రైల్ రోకో తాత్కాలికంగా బ్రేక్ పడినట్టు వారు తెలిపారు.ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదలపై పాలకులు, అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వని పక్షంలో మళ్లీ పోరాటానికి సన్నద్ధం చేస్తామని వారు చెప్పారు. విలేకరుల సమావేశంలో ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ సాధన కమిటీ కో కన్వీనర్లు నన్ని.జాన్ బాబు,పాంగి.అశోక్,కిల్లో. జగన్నాథం,పాంగి.నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థకు 5 అర్జీలు



భీమునిపట్నం, మే 19, మేజర్‌న్యూస్: భీమిలి జోన్-I ,జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంకు 05 అర్జీలు వచ్చినవని జోనల్ కమీషనర్ అయ్యప్ప నాయుడు తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం: 01, ఇంజనీరింగ్ విభాగానికి - 04 దరఖాస్తు వచ్చినవని తెలిపారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందని తెలిపారు.

## పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించా

**- సిపిఐ డిమాండ్**



పెద గంట్యాడ, మే 19, మేజర్‌న్యూస్: అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సిపిఐ) డిమాండ్ చేసింది. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం పెద గంట్యాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది . ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు నిచ్చిందని, రాష్ట్ర సమితి పిలుపు లో బాగంగా పెద గంట్యాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించామని తెలిపారు . ప్రభుత్వాలు మారినా పేదలకు న్యాయం జరగడం లేదని అన్నారు . పేదోడి ఇంటి కల నెరవేరుస్తామని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని , ఏడాది కావచ్చినా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నీ అమలు చేయడం లేదని విమర్శించారు . ఇంటి స్థలాలు కోసం



దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటి స్థలం కేటాయించాలని, ఇళ్ల ను నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. తక్షణమే కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేసారు. సిపిఐ నాయకులు కె.అచ్యుత రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జి. ఆనంద్ ,పి. దుర్గా రావు , కె. పోతన్న , యెల్లేటి శ్రీనివాస్ , పల్లే టి పోలయ్య, పిల్లా పద్మ, ఈశ్వర్ రావు ,శివ ,టిడ్ కో గృహ లబ్దిదారుల అప్పల రాజు , రమణి పాల్గొన్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



భీమునిపట్నం, మే 19, మేజర్‌న్యూస్: సిపిఎం పార్టీ భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలోస్వాతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి భీమిలి జోన్ పరిధిలో మార్కెట్ బైపాస్ రోడ్డు ఆటో స్టాండ్ , బాలాజీ నగర్ యత్తపేట లో కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సభలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా భీమిలి సిపిఎం పార్టీ జోన్ కమిటీ నాయకులు ఎస్. అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు, పంపాన సూర్యనారాయణ మాట్లాడుతూ కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నిస్వార్థ సేవా భావాన్ని వివరించారు. భారత పార్లమెంట్లో మొదటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పటికీ ఆయన జీవితంతో నిరాడంబరంగా సాగిందని పార్లమెంట్ కి సైకిల్ మీద వెళుతూ ప్రజలకి అందుబాటులో ఉండేవారని తమ సొంత భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిన మహనీయుడని దివిసీమ ఉప్పన సమయంలో తన ప్రాణాలకు తెగించి ప్రజల ప్రాణాలు కాపాడిన ధన్యజీవని కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవిత చరిత్ర నేటి యువతికి ఆదర్శప్రాయంగా ఉండాలని వారన్నారు. ఈ సభల్లో రీస్ నర్సింగ్ రావు, రేసు చెన్నారావు, కొత్తయ్య రెడ్డి, రాము, పల్ల పెంటరాజు, పల్లా పోతురాజు,రీస్ చిన్న తల్లి పోలమ్మ , ఉనం లక్ష్మి, మురా ఆటో కార్మికులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## విశాఖ సెంట్రల్ జైల్లో 'ఉగ్ర' కేసు నిందితులు




ఆరిలోవ, మే 19, మేజర్‌న్యూస్: విజయనగరంలో అరెస్ట్ అయిన ఉగ్రవాద సానుభూతిపరులు సిరాజ్ ఉర్ రెహ్మాన్, హైదరాబాద్ కు చెందిన సయ్యద్ సమీర్లను న్యాయస్థానం ఆదేశాల మేరకు విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. వీరిపై ఎక్స్ ప్లోజివ్ యాక్ట్, అన్లాఫ్ఎక్టివ్ ప్రివెన్షన్ యాక్ట్ క్రింద కేసులు నమోదయ్యాయని జైల్ సూపరిండెండెంట్ మహేశ్ బాబు తెలిపారు. వీరి ఇరువురిని విడివిడిగా సెల్స్ ఉంచినట్లు, సీసీ కెమెరాలను నిఘాలో పర్య వేక్షిస్తున్నామన్నారు.

## జనసేన పార్టీ అధిష్టానం నిర్ణయానికే కట్టుబడి ఉంటాం

అక్కయ్యపాలెం, మే 19, మేజర్‌న్యూస్: సోమవారం ఉదయం జరిగిన విశాఖ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ అభ్యర్థిగా జనసేన పార్టీ ప్రకటించిన అభ్యర్థికే నా పూర్తి మద్దతు తెలియజేస్తున్నాను. పార్టీ నిర్ణయమే నాకు శిరోధార్యం. దయచేసి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు,తప్పుడు మెసేజ్లకు స్పందించకండి. పవన్ కళ్యాణ్ నిర్ణయమే మనకి శిరోధార్యం. మీ పెద్దిశెట్టి ఉషశ్రీ 43 వార్డు కార్పొరేటర్ జనసేన అక్కయ్యపాలెం విశాఖ ఉత్తర నియోజకవర్గ నాయకురాలు.



## సమ్మెతో చావో రేవో తేల్చుకుందాం

**: అఖిల భారత సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన సేన్**



ఉక్కు నగరం, గాజువాక, మే 19, మేజర్‌న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మే 20 సమ్మెతో చావో రేవో తేల్చుకుందాం అని అఖిల భారత సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ పిలుపునిచ్చారు. సోమవారం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ సృత్యాంజలి కూడలి వద్ద బహిరంగ సభను నిర్వహించారు.

ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తపన్ సేన్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ నుంచి కాపాడుకోవడం కార్మికుల జీవన్మరణ సమస్యగా ఆయన వివరించారు. విశాఖ స్టీల్ కార్మికుల ఉద్యమం ఒంటరి కాదని దీనికి దేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక సంఘాలన్నీ మద్దతు ఇస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ పోరాటం దేశాభివృద్ధిని ప్రతిబింబిస్తోందని కనుకే దీనిని అంబానీ ఆదానికి కట్టబెట్టాలన్న పాలకుల నిర్ణయాన్ని కూడా నిలువరిస్తోందని ఆయన అన్నారు. ఈ పోరాటాన్ని అణిచివేయడానికి కార్మికుల జీవనోపాధిని మింగేస్తూ ఆర్థిక ఇబ్బందులను సృష్టించి కార్మికుల మనోధైర్యాన్ని దెబ్బతీసే చర్యలకు ప్రభుత్వ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు.

కనుక దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత ఐక్యంగా ప్రభుత్వ యాజమాన్యాల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు మరింత ఉధృతం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. అందులో భాగంగానే మే 20వ తారీకు జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఐ ఎన్ టి యు సి జాతీయ కార్యవర్గ సభ్యులు మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్య నిర్బంధాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో భాగమే మే 20 వ తారీకు జరిగే సమ్మె అని ఆయన అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు. యాజమాన్యం ఇదే పద్ధతిని కొనసాగిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ యాజమాన్యం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను స్వస్తి పలకాలని ఆయన అన్నారు. ఈ సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

సభాధ్యక్షులు వై టి దాస్, హెచ్ ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి జి గణపతి రెడ్డి, ఎఐటియుసి అధ్యక్షులు కె ఎస్ ఎన్ రావు, సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, సిపిఐ జిల్లా నాయకులు కె సత్యనారాయణ, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకులు నమ్మి రమణ, మంత్రి రవి, భాస్కర్, అప్పారావు మాట్లాడుతూ యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలకు తక్షణమే స్వస్తి పలకాలని వారు డిమాండ్ చేశారు. మే 20 వ తేదీ జరుగుతున్న సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు,78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, జిల్లా సిఐటియు నాయకులు ఎం జగ్గు నాయుడు, ఆర్ఎస్ వి కుమార్, కె ఎం శ్రీనివాస్ స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, తౌడన్న, పి వి రమణమూర్తి, బి ఎన్ రాజు, దొమ్మేటి అప్పారావు తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.